
చైతన్యం
సంకల్ప బలం
సామాజిక విలువల మాసపత్రిక
సెప్టెంబర్ 2024
రు. 20/-
వినాయకచవితి శుభాకాంక్షలు




RESCUE
TIFFINS




# చైతన్యం

సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

సెప్టెంబర్ 2024

సంపుటి -13 సంచిక - 12



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


సంపాదకీయం 4

వార్తా విశేషాలు 7

హిందూ వివాహం 22

అమ్మలగన్న యమ్మ 24

బ్రహ్మ ఖండం 27

జ్యోతిర్లింగ యాత్ర 29

సంభాషణ సంస్కృతం 34

జి జె హెచ్ హౌసింగ్ సొసైటీ 37

ఆచార్య దేవో భవ 39

కలియుగ ప్రత్యక్ష దైవం 46

తెలుగు సాహిత్య చరిత్ర 48

గళ్ళనుడి కట్టు 49



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

# పాఠకులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజలందరికీ గణపతి ఆశీస్సులు ఉండాలని , ప్రజలు మొదలు పెట్టే ప్రతి మంచి పనికి విఘ్నం లేకుండా వినాయకుడు వెన్నంటే ఉండాలని చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.

రెండు తెలుగు రాష్ట్రాలపై వరుణుడి ఆగ్రహం - వరదల విలయం- ధ్వంసమైన ఇళ్లు --- చిగురుటాకులా వణికిన ప్రజలు

తెలుగు రాష్ట్రాల్లో వరదలు పెను విధ్వంసం సృష్టించాయి .

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల కారణంగా విపరీతమైన నష్టానికి గురయ్యింది. ఈ వరదల వల్ల 67వేల మంది నష్టపోయారు. వీరిలో కేవలం ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నట్లు తెలంగాణ మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మొత్తం 117 గ్రామాలలో ఈ నష్టం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 44ఇళ్లు పూర్తిగా కుప్పకూలాయి. 600 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అనేకమంది నిరాశ్రయులయ్యారు. వరదల కారణంగా 13వేల పైచిలుకు జంతువులు మృతిచెందాయి. 51 వంతెనలు, 249 కల్వర్టులు, 166 చెరువులు ధ్వంసమయ్యాయి. ఈ వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలు కకావికలం అయ్యాయి. నివాసాలు బురద పాలయ్యాయి. చేతికి అందిన పంట వరదపాలయ్యింది. పొలాలలోకి రాళ్లు కొట్టుకువచ్చాయి. ఖమ్మంలోని మున్నేరు వాగు పోలేపల్లి పంచాయితీలో రాజీవ్ గృహకల్ప సముదాయాలు బాగా దెబ్బతిన్నాయి. ఇళ్లలోని సామాగ్రి అంతా బురద పాలయ్యింది. ఈ గృహాల గోడలు బీటలు వారాయి. తలుపులు, కిటికీలు కొట్టుకుపోయాయి. ఇళ్లలోని సామాగ్రి మున్నేరు ప్రవాహంలో కొట్టుకుపోయింది. ప్రతీ ఇంటికీ లక్షల్లో నష్టం వాటిల్లింది.

ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం భీభత్సము సృష్టించింది. అంతకు ముందెన్నడూ కనీ విని ఎరుగని రీతిలో, వరదలు కకావికలం చేయగా, వరద తాకిడికి నెల్లికుదురు మండలం రావిరాల ఎస్సీ కాలనీ నిలువెల్లా వణికి పోయింది. కాలానికి ఎగువన 700 ల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు నాలుగు పొంగి కాలనీని ముంచెత్తింది. నివాసాలన్నీ బురదమయమై, పొలాలు రాళ్ళ పాలై ప్రజల పరిస్థితి ఎంతో దయనీయంగా మారింది. నిద్ర లేచేసరికి తరుముకొచ్చిన వరద, పుట్టెడు శోకాన్ని, దుఃఖాన్ని మిగిల్చింది. ఊహకందని విధంగా దూసుకొచ్చిన 'మున్నేరు' ఖమ్మం ముంపు ప్రాంతాల వాసులను కోలుకోలేని దెబ్బ తీసింది. కొందరు ఇళ్ల పైకి ఎక్కి సాయం కోసం హాహాకారాలు చేయగా, మరి కొందరు బంధువుల గృహాలు పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్నారు. మున్నేరు శాంతించిన తరువాత స్వగృహాలకు చేరుకొని, ఆనవాళ్లు కోల్పోయిన ఇల్లు, రూపురేఖలు మారిన కాలనీలను చూసి కన్నీరుమున్నీరయ్యారు. కట్టుబట్టలతో రోడ్డునపడ్డామని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. ఎటు చుసిన రోడ్లపై పొంగుతున్న వాగులు, బురద ముంచెత్తిన నివాసాలు, అనేక గ్రామాల్లో కుప్పకూలిన ఇళ్లు, కట్టుబట్టలతో రోడ్లపైకి చేరిన బతుకులు. ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారు .

వరదతో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులకు సాయం అందించేందుకు వెనుకాడేది లేదని, వరదల్లో 16 మంది చనిపోయారని రూ వేల కోట్ల ఆస్తి నష్టం, పంట నష్టం సంభవించిందని పేర్కొన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ 5, 438 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. వరదల్లో మరణించిన బాధితులకు రూ 5 లక్షల చొప్పున పరిహారం, రాష్ట్రంలో జరిగిన పంట నష్టానికి ఎకరానికి రూ 10,000 ల చప్పున పరిహారం .పశువులు చనిపోతే రూ 50 ,000 ఇస్తామని తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు నమోదు చేయాలని అన్నారు.

## స్తంభించిన రైల్వే

ఇంటికన్నె స్టేషన్ సమీపంలో ని రెండు చెరువులు ఒకేసారి మత్తడిపోశాయి. వాటి నుంచి నీటి ప్రవాహం ఒక్కసారిగా అధికంగా రావడం... కల్వర్టు చిన్నదిగా ఉండడంతో వరద ఉధృతిని తట్టుకోలేకపోయినట్లు అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తోంది శనివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఈ ప్రమాదం జరగడంతో డ్యూటీలో ఉన్న ట్రాక్ మెన్ రైలు పట్టాలు వేలాడుతున్న విషయాన్ని గుర్తించి అధికారులను అప్రమత్తం చేశారు. లేదంటే తీవ్ర ప్రమాదం జరిగేదని రైల్వే వర్గాలు చెబుతున్నాయి .వర్షాలు వరదల కారణంగా రైల్వే శాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది. 496 రైళ్లు రద్దవ్వగా, 152 రైళ్లను దారి మళ్లించడం జరిగింది. మరో వైపు ట్రాక్ పునరుద్ధరణకు మరో రెండు రోజులు పడుతుందని దక్షిణ మధ్య రైల్వే జీఎం తెలిపారు. ఉత్తర భారత దేశంనుంచి వరంగల్ మీదుగా విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లను కాజీపేట నుంచి కాచిగూడ మీదుగా మళ్లిస్తున్నారు.

## వరదల వల్ల 570 ఆర్టీసీ బస్సులు రద్దు

ఏపీ తెలంగాణలో భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. వాగులు వంకలు పొంగి పొర్లడం తో ఖమ్మం, విజయ వాడ, మహబూబాబాద్ లోని చాలా చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. దీంతో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది .

హైదరాబాద్ విజయవాడ మధ్య సెప్టెంబర్ 1 న రాత్రి వరకు 877 బస్సులు రద్దు చేయగా .. . మరల 570 బస్సులను రద్దు

చేసింది. టీజీఎస్ ఆర్టీసీ ముఖ్యంగా వరద ఉధృతి ఎక్కువగా ఉన్న ఖమ్మం జిల్లాలో 160 , వరంగల్ జిల్లాలో 150, రంగా రెడ్డి జిల్లాలో 70 కి పైగా వాహనాలను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. వరద ఉధృతి తగ్గాక మళ్ళీ నడుపుతామని చెప్పారు. హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారి మళ్లించారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 103 మంది ఉత్తమ గురువులుగా పురస్కారాలు అందుకున్నారు.

ఏపీ వార్తలు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వరదలు అల్లకల్లోలం చేశాయి.

ఏపీలో వరదల నష్టం అంచనాకు నిపుణుల బృందాన్ని పంపుతున్నట్టు ప్రకటించిన అమిత్ షా

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ లో స్పందించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు.

కేంద్ర బృందం వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలను అక్కడికక్కడే అంచనా వేయడానికి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని వరద ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించనుంది. పర్యటన తర్వాత తక్షణ సాయంపై కేంద్ర బృందం సిఫారసు చేస్తుందని తెలిపారు.

త్వరలో వరద పరిస్థితిపై సత్వరమే స్పందించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర బృందం పర్యటనను స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్ర బృందం సిఫార్సుల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. బాధిత ప్రజలకు సకాలంలో సహాయాన్ని అందించడానికి కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

కేంద్ర మంత్రి అమిత్ షా తో ఫోన్లో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఏపీలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరానని తెలిపారు. విజయవాడలో, రాజధానిలోనూ ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

ఏపీలోని భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ వరదల కారణంగా ఇప్పటివరకు 20 మంది మృతి చెందారని ప్రభుత్వం ప్రకటించింది. 1,69,370 ఎకరాల్లో పంటతో పాటు 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం వాటిల్లిందని వెల్లడించింది. ఈ వరదల ఫలితంగా 2 లక్షల 34 వేల మంది రైతులు నష్టపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేసింది.3973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని సర్కార్ తెలిపింది. 78 చెరువులకు, కాలువలకు గండ్లు ఏర్పడగా, వరదల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 6, 44, 536మంది నష్ట పోయారని ప్రభుత్వం తెలిపింది. వరదల వల్ల 212 పశువులు, 60 వేల కోళ్లు మృతి చెందినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. వరదల వలన 22 సబ్ స్టేషన్లు దెబ్బ తిన్నాయి మరోవైపు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతంగా సాగుతున్నాయి.

ఏపీ, తెలంగాణ వరద బాధితులకు సినీ తారల సహాయం..!

భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. పలు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సెలెబ్రెటీలు విపత్తు బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు. హీరో NTR, సిద్దు, విశ్వక్ తమ వంతు సాయంగా విరాళాలు ప్రకటించారు.

గత నాలుగు రోజులుగా భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. వరద నీటి ప్రభావం ఎక్కువ కావడంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. అక్కడి ప్రజలు తినడానికి తిండి, నీరు, నివాసం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇప్పటికే చర్యలు చేపట్టిన ప్రభుత్వం బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. ఈ విపత్తు నేపథ్యంలో పలువురు సినీ తారలు, ప్రముఖులు రెండు రాష్ట్రాల బాధితులకు సాయం చేందుకు ముందుకు వస్తున్నారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ప్రకటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ రూ. కోటి, నందమూరి బాలకృష్ణ రూ. కోటి, మహేష్ బాబు రూ. కోటి, పవన్ కళ్యాణ్ రూ. కోటి, విశ్వక్ సేన్ రూ. 10 లక్షలు, సిద్దు జొన్నలగడ్డ రూ. 30 లక్షలు, వైజయంతి రూ. 25లక్షలు, హాసిని హారిక ఎంటర్ టైన్మెంట్స్ రూ. 50 లక్షల విరాళాలు ప్రకటించారు.

సీఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

విజయవాడలోని మధురానగర్ లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది . వరదను పరిశీలించేందుకు రైలు వంతెన పైకి సీఎం వెళ్లారు . బ్రిడ్జ్ పై నడిచి బుడమేరు ఉధృతిని చంద్రబాబు పరిశీలించారు . రైలు వంతెనపై చంద్రబాబు నడుస్తుండగానే, రైలు ఎదురుగా రావడంతో , భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు . చంద్రబాబుకు అతి సమీపంలో రైలు వెళ్ళింది . రైలు తగలకుండా ఓ పక్కకు సీఎం నిలబడి ఉండడంతో పెను ప్రమాదం తప్పింది .

జాతీయ వార్తలు :

బెంగాల్ హత్యాచారం ఘటన -- రేప్ చేస్తే అంతే- కఠిన బిల్లు

అత్యాచార కేసులలో దోషులకు జీవితఖైదు విధించే యాంటీ-రేప్ బిల్లును బెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అపరాజిత ఉమెన్ అండ్ చైల్డ్ బిల్లు-2024 పేరుతో తీసుకొచ్చిన బిల్లును ఆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మొలాయ్ గాటక్ మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను సవరించి అత్యాచారం, లైంగిక నేరాలకు సంబంధించిన కొత్త నిబంధనలను ప్రవేశపెట్టి, మహిళలు, పిల్లల రక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకొచ్చారు. పెరోల్ లేకుండా దోషులకు జీవితకాల కారాగార శిక్ష విధించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. అపరాజిత ఉమెన్ అండ్ చైల్డ్ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చారిత్రకమని వ్యాఖ్యానించారు. "ఈ బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్ర చట్టంలోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం అందించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో సీబీఐ నుంచి న్యాయం కోరుతు న్నామని మమత తెలిపారు . దోషులకు మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు . గవర్నర్ ఆమోదం తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు ఈ బిల్లు వెళ్లనుంది .

అంతర్జాతీయం :

నేను గెలిస్తే రహస్య పత్రాలను విడుదల చేస్తా -- ట్రంప్

అధ్యక్ష ఎన్నికల్లో తాను గెలిస్తే దేశంలోని రహస్య విషయాలను బయట పెడతానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు . అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి శ్వేతసౌధంలో అడుగుపెడితే యూఎఫ్ఓ( గుర్తు తెలియని ఎగిరే వస్తువు ) దృశ్యాలు , మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ హత్యకు సంబంధించినపత్రాలు, ఎప్ స్టైన్ ఫైల్స్ వంటి రహస్యాలను బహిర్గతం చేస్తానని హామీ ఇచ్చారు. కెన్నడీ విషయంలో డెమోక్రాట్లు ముందుకు నెడుతున్నారని ట్రంప్ పేర్కొన్నారు . ఇప్పటికే తాను చాలా పత్రాలు విడుదల చేసినట్లు చెప్పారు. కానీ చాలా మంది తన వద్దకు వచ్చి అలా చేయవద్దని కోరుతున్నారు కానీ తాను వాటిని ముందే విడుదల చేస్తానని స్పష్టం చేశారు.

భారత్ లోను సింగపూర్ ల సృష్టి --- మోదీ

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు . భారత్ కూడా అనేక సింగపూర్ లను సృషించాలనుకుంటోంది . సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్ తో చర్చలు జరిపారు . ఇది కేవలం, భాగస్వామ్య దేశం కాదని .. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు ప్రధాని మోదీ.

మన దేశంలో మనం ఎన్ని చట్టాలు చేసుకున్నాము? అనే దాని కన్నా, ఎంత పకడ్బందీ గా అమలవుతున్నాయి? చట్టాలను చుట్టాలుగా కాకుండా, చట్టం ఎవరికైనా చట్టమే అని, చట్టానికి ఎలాంటి వారైనా భయపడవలసిందే అని, అలా ఎప్పుడు చట్టానికి విలువ నిస్తారో అప్పుడే దేశంలో న్యాయం బ్రతికి నట్లు అని మన దేశాలోని విశ్లేషకులే కాక, విదేశాలలోని ప్రజల అభిప్రాయం కూడా. మన నిజాయితీ ని, మనం కాపాడుకోవాలి. నిజాయితీగా బ్రతకడం నేర్చుకోవాలి. విద్య విషయంలో కూడా మనం నిజాయితీని కోల్పోతున్నాం. అందుకే ఎంతో కష్టపడి చదువుకున్న విద్యార్థులు కుడా, ఈ దేశం నుండి చదువుకుని వెళ్ళి, మరల విదేశాలలో పరీక్షలు వ్రాయవలసిన అవసరం ఏర్పడుతోంది . మన మీద నమ్మకం కోల్పోకూడదు.

వాతావరణ శాఖ వచ్చే ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, అందుకు తగినట్లుగానే ప్రభుత్వం ప్రజలకోసం తగిన చర్యలు తీసుకోవడం అత్యంత ఆవశ్యకం. ఉదాహరణకు అమెరికా లో గం 1. 10 కి వర్షం వస్తుంది అంటే కరెక్ట్ గా అదే టైము కి వస్తుంది. గం 1. 30కి ఆగుతుంది అంటే అలాగే జరుగుతుంది. మన దేశంలో కూడా అలాటి పరిస్తితులే రావాలని కోరుకుందాం. అలాంటప్పుడు ప్రజలు ఎక్కువ నష్టపోయే ప్రమాదం ఉండదు కదా !

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వాలు, బాధితులకు చేస్తున్న సహాయం ప్రతి ఒక్కరూ అందుకుని, మరల పూర్వ స్థితికి రావాలని, ప్రజలందరూ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కోరుకుంటోంది మీ చైతన్యం సంకల్పబలం.



**సర్వేజనా సుఖినోభవంతు**

తీగవరపు శాంతి

# వార్తా విశేషాలు

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ



సచివాలయం లో తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ

రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో నడిబొడ్డున తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అంతా పాల్గొని భూమి పూజ చేశారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజునే (డిసెంబర్ 9) తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించింది, 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని తెలిపారు. 2014 లో తెలంగాణ ఏర్పాటు కల సాకారమైందని, తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు గత పాలకులకు మనసు రాలేదని బిఆర్ఎస్ నేతలను విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో నిర్మించామని, ప్రపంచానికే ఆదర్శంగా నిలబడ్డామని చెప్పారు. కానీ తెలంగాణ తల్లిని మరిచారని పేర్కొన్నారు. ప్రగతి భవన్ లో గుడి నిర్మించుకుని పోలీస్ పహారా పెట్టారని ధ్వజమెత్తారు.

రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని మేధావులు సూచించారని, రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా ఉందని భావించామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సచివాలయంలో జూన్ 2న ప్రకటించాను. తెలంగాణ ఏర్పాటుకు డిసెంబర్ 9 న పునాదిరాయిగా మారింది. తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 పండుగరోజని, అదే రోజు తెలంగాణ తల్లి విగ్రహ ప్రారంభోత్సవం జరుపుకోబోతున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ విధానాలకు కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకమని, ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, రాష్ట్ర ఏర్పాటులో కూడా కీలక పాత్ర పోషించిన ఆనవాళ్లు ఇక్కడ ఉన్నాయని వెల్లడించారు.

# తీహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదల- కుటుంబ సభ్యులను చూసి భావోద్వేగం




బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీ తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమెకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జైలు నుంచి విడుదలైన కవితకు బి ఆర్ ఎస్ నేతలు స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకు రాగానే కొడుకు, భర్తను చూసిన కవిత భావోద్వేగానికి గురయ్యారు. అన్నయ్య కేటీఆర్ ను గుండెలకు హత్తుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం లో అరెస్టైన కవిత 165 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఈడీ, సీబీఐ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ సుప్రీంకోర్టు కవిత రూ. 10 లక్షల పూచీకత్తు సమర్పించగా బెయిల్ మంజూరు చేయడం జరిగింది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలు నుంచి బయటకి వచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ,కేసీఆర్ బిడ్డను, తప్పు చేసే ప్రసక్తే లేదు. మేం పోరాట యోధులమని, న్యాయ పరంగా, రాజకీయంగా పోరాడతామని అన్నారు. తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. నా ఈ పరిస్థితికి రాజకీయాలే కారణమన్నారు. నన్ను జైల్లో పెట్టడం వల్ల ఇంకా జగ మొండిగా మారానన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. తన పోరాటం కొనసాగుతుందన్నారు.

తనను అనవసరంగా జగమొండిగా చేశారని, తన 18 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. తన పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైల్లో ఉండడం ఇబ్బందికర విషయం అని అన్నారు. ఇలాంటి ఇబ్బంది గురి చేసిన వారికి తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. మాకు సమయం వస్తుందని, తప్పకుండా తిరిగి చెల్లిస్తామని అన్నారు. తన కుటుంబానికి తోడుగా ఉన్న వారికందరికీ హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో ఛార్జిషీటు దాఖలైనందున కవిత బెయిల్ పొందడానికి అర్హురాలని కవిత తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు కవిత సాక్ష్యాధారాలను ధ్వంసం చేశారని, దాదాపు 16 మొబైల్ ఫోన్లను కవిత ధ్వంసం చేశారని సీబీఐ, ఈడీ తరపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఈ వాదనలు విన్న కోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసింది.



# డేటింగ్‌యాప్స్‌తో జాగ్రత్త..వలపువలవేస్తే..గిలగిలా

ఓ యువకుడికి డేటింగ్ యాప్‌లో పరిచయం అవుతారు. మాటలతో మైమరపిస్తారు. వలపు వల విసిరి.. డబ్బులు దండు కుంటారు. అవును.. హైదరాబాద్ నగరంలో డేటింగ్ యాప్స్‌తో ఇప్పుడు పెద్ద దందానే నడుస్తోంది. ఈ దందాలో కేవలం అమ్మాయిలే కాదు.. పబ్‌లు, క్లబ్‌లు కూడా ఉంటున్నాయి.




ప్రస్తుతం వందలాది డేటింగ్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితో రోజుకో రకమైన మోసం జరుగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాల్లో డేటింగ్ యాప్స్ దందా నడుస్తోంది. కేవలం అమ్మాయిలే కాదు.. క్లబ్‌లు, పబ్‌లు కూడా ఈ దందాలో పాలు పంచుకుంటున్నాయి. అందినకాడికి దోచుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలపై పోలీసులు అవగాహన కల్పిస్తున్నా.. మోసాలు మాత్రం తగ్గడం లేదు.

రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని, ఆధ్యాత్మిక, ప్రకృతి, ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను తయారు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటకంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకుని, వాటిలో మెరుగైనవి అనుసరించాలని సూచించారు.




పక్కా స్కెచ్‌తో రప్పిస్తారు.. ఓ యువకుడికి డేటింగ్ యాప్‌లో అమ్మాయి పరిచయం అయ్యింది. ఆమె పిలిచింది కదా అని అతడు ఎగేసుకుంటూ వెళ్లాడు. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ పబ్‌లోకి ఇద్దరూ కలిసి వెళ్లారు. ఇలా వెళ్లారో లేదో.. అలా వేల రూపాయల బిల్లు వచ్చింది. దీంతో పాపం అతడికి గుండె ఆగినంత పనైంది. కానీ.. ఏం చేయలేని పరిస్థితి. అమ్మాయి పక్కన ఉంది కాబట్టి.. బిల్లు కట్టేసి మారు మాట్లాడకుండా వచ్చేశాడు.

## అనుభవాల క్రమమే జీవితం



అనుభవాల క్రమమే జీవితం, అనుభవమే గురువు --- స్వామి వివేకానంద

ఆచార్యుడి నుంచి రాష్ట్ర పతిగా ఎదిగిన 'భారతరత్న' డాక్టర్ సర్వేపల్లి

ఈ ప్రపంచానికి మీరు కేవలం ఉపాధ్యాయులే కావచ్చు. మాకు మాత్రం కథానాయకులు.

మాకు మాత్రం మీరే ప్రేరణ. మాకు మాత్రం మీరే జీవన నౌక

మాకు మాత్రం మీరే ఆదర్శం

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు
గురుదేవో మహేశ్వర:
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ
గురువేనమ:

శిష్యుడికి ఎన్నెన్నో విషయాలను నేర్పించి, ఎదుగుదలను చూసి ఆనంద పడే గురువే నిజమైన ఉపాధ్యాయుడు. ఈ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా.. వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి.అందుకేఆవృత్తిఅంటేనాకు ఎంతో గౌరవం - అబ్దుల్ కలాం

విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే విద్యను నేర్పి విజ్ఞానం నేర్పి, వివేకంతో నడుచుకోవడం నేర్పించి, నాగరికత, సంస్కారం నేర్పించి, జీవితానికి అర్థం నేర్పించి, మానవత్వపు విలువలను పెంచి, జీవితంలో వెలుగులు నింపేవారే అసలైన గురువు.

ఎదుగుదలను, పాదాభివందనాన్ని గురుదక్షిణగా భావించే ప్రియమైన గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు .

---

## భారత న్యాయ వ్యవస్థపై అత్యంత గౌరవం

భారత న్యాయ వ్యవస్థపై అత్యంత గౌరవం, విశ్వాసం, నమ్మకం ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే విధంగా న్యాయ ప్రక్రియ పైనా గట్టి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. కవిత బెయిల్ విషయంలో సుప్రీం కోర్టును ప్రశ్నించినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలపై సీఎం రేవం రెడ్డి స్పందిస్తూ, ఎక్స్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఎక్స్ ద్వారా సీఎం స్పందించారు. న్యాయ వ్యవస్థపై తనకు గట్టి నమ్మకం ఉందని,పత్రికల్లో తన వ్యాఖ్యలను వక్రీకరించారని, దీని పట్ల బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అత్యంత గౌరవం ఉందని అన్నారు. భారత



రాజ్యాంగ నీతిపై దృఢ విశ్వాసం ఉన్న వ్యక్తిగా, న్యాయ వ్యవస్థ పట్ల తనకున్న గౌరవం ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు .

# పారాలింపిక్స్ 2024

పారిస్ నగరంలో ఈ మధ్యనే ఒలింపిక్ గేమ్స్ నిర్విఘ్నంగా ముగిసాయి. తిరిగి పారిస్ నగరం మరో క్రీడల పోటీకి వేదిక అయ్యింది. అదే పారాలింపిక్స్ 2024.

పారాలింపిక్స్ అంటే ఏమిటో తెలుసుకుందాము. గ్రీక్ భాషలో para అంటే పక్కపక్కనే అని అర్థం వస్తుంది. ఈ para olympics అనే మాటను కుదించి paralympics అని వ్యవహరిస్తున్నారు.

ఈ పారాలింపిక్స్ దివ్యాంగ క్రీడాకారులకోసం మాత్రమే.

పారాలింపిక్స్ క్రీడలు రెండు విధాలు. ఒకటి సమ్మర్ పారాలింపిక్స్, రెండోది వింటర్ పారాలింపిక్స్. ఈ పారాలింపిక్స్ కుడా నాలుగు సంవత్సరాలకో సారి జరుగుతాయి. సమ్మర్ పారాలింపిక్స్ జరిగిన రెండు సంవత్సరాల తర్వాత వింటర్ పారాలింపిక్స్ జరుగుతాయి.

ఇప్పుడు పారిస్ లో జరుగుతున్నవి సమ్మర్ పారాలింపిక్స్. ఆగస్ట్ 28 న ప్రారంభం అయిన ఈ క్రీడల మహోత్సవం సెప్టెంబర్ 8 న సంపన్నం అవుతాయి. రెండేళ్ళ తర్వాత అంటే 2026లో వింటర్ పారాలింపిక్స్ ఇటలీ లో జరగబోతున్నాయి.

పారాలింపిక్స్ లో 28 రకాల క్రీడలు ఉంటాయి. అందులో 22 క్రీడలు సమ్మర్ పారాలింపిక్స్ లోను, 6 క్రీడలు వింటర్ పారాలింపిక్స్ లోను జరుగుతాయి.

సమ్మర్ పారాలింపిక్స్ లో జరిగే క్రీడా పోటీలు:

1. పారా ఆర్చరీ
2. పారా అథ్లెటిక్స్
3. పారా బాడ్మింటన్
4. బ్లైండ్ ఫుట్బాల్
5. బొచీ
6. పారా కనో
7. పారా సైక్లింగ్
8. పారాఎక్విస్ట్రియాన్
9. గోల్ బాల్
10. పారా జూడో
11. పారా పవర్ లిఫ్టింగ్
12. పారా రోయింగ్
13. షూటింగ్ పారా స్పోర్ట్
14. సిట్టింగ్ వాలీ బాల్
15. పారా స్విమ్మింగ్
16. పారా టేబుల్ టెన్నిస్
17. పారా టేక్వాండో
18. పారా ట్రయాథియాన్
19. వీల్ చైర్ బాస్కెట్ బాల్
20. వీల్ చైర్ ఫెన్సింగ్
21. వీల్ చైర్ రగ్బీ
22. వీల్ చైర్ టెన్నిస్

వింటర్ పారాలింపిక్స్ లో జరిగే క్రీడా పోటీలు:

1. పారా ఆల్పైన్ స్కీయింగ్
2. పారా బయాథలాన్
3. పారా క్రాస్ కంట్రీ స్కీయింగ్
4. పారా ఐస్ హాకీ
5. పారా స్నో బోర్డ్
6. వీల్ చైర్ కర్లింగ్

భారత దేశం కూడా ఈ సమ్మర్ పారాలింపిక్స్ లో పాల్గుంటోంది. ఇంతమటుకు అందిన వార్తల ప్రకారం మన దేశం ఇప్పటివరకు 29 మెడల్స్ గెలుచుకుంది. ఇందులో 7 స్వర్ణం, 9 వెండి మరియు 13 కాంస్య పతకాలు ఉన్నాయి. 219 పతకాలతో చైనా అగ్రస్థానంలో ఉంది.

# వర్షాలు ... వరదలతో రూ 5వేల కోట్లు నష్టం



వర్షాలు ... వరదలతో రూ. 5వేల కోట్లు నష్టం -- జాతీయ విపత్తుగా పరిగణించాలి -- రేవంత్ రెడ్డి

భారీ వర్షాలు వరదల కారణంగా రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగినట్లు ప్రాధమికంగా గుర్తించినట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం వెంటనే రూ 2 వేల కోట్లు రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. సూర్యాపేటకు వెళ్లిన ఆయన, మోతె మండలం రాఘవాపురం లో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జరిగిన పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం తక్షణ సాయం కోసం సూర్యాపేట కలెక్టర్ కు రూ. 5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులను క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచి, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ 5 లక్షల చప్పున పరిహారం ప్రకటించామని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని సీఎం అన్నారు. ఖమ్మం, నల్గొండ పరిస్థితిని ప్రధాని మోదీ, హోం మంత్రి అమితాషాకు వివరించామని జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాని మోదీని ఆహ్వానించామని కేంద్రం తక్షణమే రూ 2వేల కోట్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.





భారీ వర్షాల కారణంగా 1400 ల బస్సులు రద్దు. కొద్దీ గంటల్లో కురిసిన కుంభవృష్టిలా కురిసిన భారీ వర్షాలతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగి మరమ్మత్తులు చేశారు. కరెంటు సరఫరా నిలిచిపోతే వెంటనే సమీపంలోని విద్యుత్ సిబ్బంది సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.



విజయవాడ చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీ ఆర్ ఎఫ్ బృందాలు విజయవాడకు చేరుకున్నాయి. తమిళనాడు నుంచి 3, పంజాబ్ నుంచి 4, ఒడిశా నుంచి 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. పవర్ బోట్లు, రెస్క్యూ పరికరాలతో వారు వచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో సహాయక చర్యల్లో 8 ఎన్డీఆర్ ఎఫ్, 10 ఎస్డీ ఆర్ ఎఫ్ బృందాలు పాలు పంచుకుంటున్నాయి. 4 హెలికాప్టర్లు కూడా విజయవాడ రానున్నాయి. పొంగిపొర్లే, వాగులు, కాలువలు మ్యాన్ హోల్స్ కు దూరంగా ఉండాలని సూచించారు.




కోల్ కతా డాక్టర్ అత్యాచారం, హత్య కేసు : మమతా బెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థుల నిరసన నిరస నకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు

ఆగస్టు 9న ఉదయం కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని సెమినార్ హాల్‌లో జూనియర్ డాక్టర్ మృతదేహం కనిపించింది. ఆమెపై అత్యాచారం చేసి, ఆపై హత్యకు పాల్పడ్డారని వైద్యుల ప్రాథమిక నివేదికలో తేలింది.

ఈ ఘటన తరువాత మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి.

ఈ ఘటనకు సంబంధించిన కేసులో పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు.

ఆ రాష్ట్ర పోలీసులు ఈ కేసు విచారణలో జాప్యం చేస్తున్నారన్న విమర్శలతో దీన్ని ప్రస్తుతం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) విచారిస్తోంది.

'పశ్చిమబంగ ఛాత్ర సమాజ్' అనే విద్యార్థి సంస్థ చేపట్టిన 'నబాన్న అభియాన్' నిరసన మార్చ్‌పై ప్రభుత్వ అలర్ట్ అయింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవి నుంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్ దిశగా కదిలారు. దీంతో సెక్రటేరియట్ వద్ద భద్రతా చర్యలను ప్రభుత్వం కట్టుదిట్టం చేసింది.

ఈ సమయంలో నినాదాలు చేస్తూ సెక్రటేరియట్ వైపుగా వెళ్తున్న నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగింది. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

పోలీసుల లాఠీ చార్జ్‌కు ముందు నిరసనకారులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నట్లు వార్తా సంస్థ ఏఎఫ్‌పీతో ఒక కాలేజీ విద్యార్థి నమితా ఘోష్ అన్నారు.

ఘర్షణలు సృష్టించిన సుమారు వందమందిని తాము అరెస్ట్ చేసినట్లు ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

ఆగస్టు 9న ఈ ఘటన జరిగినప్పటి నుంచి ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఆగస్ట్ 14న రాత్రి పూట 'రిక్లయిమ్ ది నైట్ మార్చ్' పేరుతో నిర్వహించిన ఆందోళనల్లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వేల మంది మహిళలు పాల్గొన్నారు.

అప్పటి నుంచి ఆందోళనల్లో కొన్ని రాజకీయ ర్యాలీలు కనిపిస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్న భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కార్యకర్తలు.. పోలీసులతో ఘర్షణకు దిగుతున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మమతా




బెనర్జీ ప్రభుత్వం మహిళలకు అభద్రత వాతావరణాన్ని కల్పి-స్తున్నారని విపక్షాలు ఆరోపిస్తు-న్నాయి.

ట్రైనీ వైద్యురాలిపై అత్యాచా-రం-హత్య కేసును సుమోటోగా తీసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో విచారణ చేపట్టింది. ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యంపై పశ్చిమ బెంగాల్ ప్రభు-త్వాన్ని సుప్రీంకోర్టు మందలిం-చింది. ఆస్పత్రి యాజమాన్యం ఏం చేస్తోందని ప్రశ్నించింది.

“పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడుతూ, సంఘటన స్థలాన్ని సురక్షితం-గా ఉంచాల్సింది. కానీ వారు అలా ఎందుకు చేయలేదో అర్థం కావడం లేదు” అని కోర్టు వ్యా-ఖ్యానించింది.

ఈ ఘటనతో పశ్చిమ బెంగాల్ ప్ర-భుత్వం వర్క్ ప్లేస్‌లలో మహిళల భద్రతా కోసం పలు చర్యలు ప్ర-కటించింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సీసీటీవీ పర్యవేక్షించే సేఫ్ జోన్లు, విశ్రాంతి గదులను కేటాయిస్తు-న్నట్లు తెలిపింది.




మన ఇండియాలోని వైద్యులే కాక "అమెరికాలోని టెక్సాస్ స్టేట్ లోని హ్యూస్టన్" నగరం లోని వైద్యులు కూడా ట్రైనీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు . సత్వరమే న్యాయం చేయాలంటూ ప్రభుతాన్ని కోరారు.

## విజయవాడ లో తీవ్ర విషాదం --- ఇంద్రకీలాద్రిపై విరిగిపడ్డ కొండ చరియలు



బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో మహా విషాదం చోటుచేసుకుంది. భారీ వర్షాలకు విజయవాడలోని మొగల్రాజపురం సున్నపు బట్టి సెంటర్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. విషయం తెలుసుకున్న అధికారులు, సహాయక సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. దీంతో పాటుగా ఇంద్రకీలాద్రి కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. దుర్గ గుడి వద్ద ఉన్న కంట్రోల్ రూమ్ పూర్తిగా ధ్వంసమైంది.

మొగల్రాజపురం సున్నపు బట్టి సెంటర్ వద్ద ఓ ఇళ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఓ ఇల్లు పూర్తిగా దెబ్బతినగా.. మరో మూడు ఇళ్ల పాక్షికంగా ధ్వంసమయ్యాయి. పూర్తిగా దెబ్బ తిన్న ఇంట్లో పలువురు చిక్కుకున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. వీరిలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. వీరి మృతి పట్ల సీఎం చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడపై వరుణుడు ఏకధాటిగా దాడి చేస్తున్నాడు. ఈ కుంభవృష్టికి కొండచరియలు విరిగిపడ్డాయి. గుణదల, మాచవరం, క్రీస్తు రాజపురం, విద్యాధరపురం, చిట్టినగర్ తదితర ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడే అవకాశం ఉన్నందున అక్కడి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు విజయవాడ నగరం మొత్తం నీట మునిగింది. విజయవాడ బస్టాప్‌తో పాటుగా గుంటూరుకు వెళ్లే మార్గాలు అన్నీ నిటమునిగాయి. దీంతో రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి

## మీ 'సేవ' కేంద్రాల ద్వారా కొత్తగా 9 రెవెన్యూ సేవలు

రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ద్వారా కొత్తగా 9 రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి . తహసిల్దారు కార్యాలయాల్లో కాకుండా వివిధ ధ్రువీకరణ పత్రాలను ఆన్ లైన్ ద్వారా అందించాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నిర్ణయించారు . ప్రస్తుతం తహసీల్దారు నేరుగా జారీ చేస్తున్న పత్రాలను ప్రజలు ఆన్ లైన్ లో మీ సేవ కేంద్రాల నుంచి పొందేలా చర్యలు చేపట్టారు . తొమ్మిది రకాల పాత్రలకు సంబంధించిన వివరాలు 'మీ సి ఆన్ లై బోర్డులో ఉంచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం ఆదేశించింది.

మీ సేవ ద్వారా పొందే పత్రాలు

1. పౌరుల పేరు మార్పిడి
2. తరచూ జారీ చేసే ఆదాయం
3. స్థానికత నిర్ధారణ
4. స్టడీ గ్యాప్ సెర్టిఫికేట్
5. మైనారిటీ ధ్రువీకరణ
6. క్రీమీలేయర్, నాన్ క్రీమీలేయర్
7. మార్కెట్ విలువ
8. ఖాస్రా, పహాణీల వంటి పాత ధ్రువీకరణ పత్రాలు
9. ఆర్వోఆర్ --1(బి ) సర్టిఫైడ్ కాపీలు

---

## తహసిల్దారు స్థాయి లోనే భూ సమస్యలకు పరిష్కారం ...

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తీసుకురానున్న భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల (ఆర్వోఆర్-2024 ) చట్టానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో కీలక సూచనలు అందాయి. ప్రధానంగా తహసీల్దార్ స్థాయిలోనే ప్రజల నుంచి ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జులై 2 నుంచి 23 వ తేదీ వరకు ఆర్వోఆర్ -2024 చట్టం ముసాయిదాను భూ పరిపాలన ప్రధాన కమిషనర్ వెబ్ సైట్ లో ఉంచి వివిధ వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించారు. కలెక్టర్ల ఆధ్వర్యం లో ఆ నెల్లోనే 24,25 తేదీల్లో జిల్లాల్లోనూ ప్రతేకంగా చర్చావేదికలు, సమావేశాలు ఏర్పాటు చేసి , మేధావులు, నిపుణులు, ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు స్వీకరించారు. ఈ క్రమంలో వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను క్రోడీకరించి ప్రధానమైన వాటిని గుర్తించే పనిని రెవెన్యూ శాఖ చేపట్టింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ధరణి మిత్తల్ సూచించినట్లు తెలిసింది ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రెవెన్యూ శాఖా మంత్రి పరిశీలించిన పిమ్మట ముఖ్య మంత్రి దృష్టికి వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాక , ఈ మేరకు కొత్త చట్టంలో మార్పులు చేర్పులు ఉంటే అవకాశం ఉన్న-

ట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి .
ముసాయిదాపై ప్రజలనుంచి అనేక సూచనలు అందాయి. ముఖ్యంగా తహసీల్దార్ స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలని ఎక్కువ విజ్ఞప్తులు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రతి సమస్యకు జిల్లా కేంద్రం, హైదరాబాదు వరకు వెళ్ళవలసి రావడం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది కావున ధరణి రాక ముందు మండల స్థాయిలోనే ప్రతీ సమస్యకు పరిష్కారం లభించేది .. ఇప్పుడు కూడా అదే తరహాలో వీలు కల్గించాలని కోరినట్లు తెలుస్తోంది. ఏదైనా సమస్యపై దరఖాస్తు చేస్తే నిర్ణీత సమయంలో అది పరిష్కారం అయ్యేలా చూడాలని ... దీనికి సిటిజన్ ఛార్ట్ రూపొందించాలని కొందరు కోరారు. రద్దయిన వీఆర్వో, వీఆర్ ఏ లతో ఇతర శాఖల్లో చేరి నష్టపోయిన కొందరు తమను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన చట్టంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు తీసుకునేలా గుర్తింపు ఇవ్వాలని పలువురు కోరారు.

---

## ఫ్లూ జ్వరం వస్తే యాంటీబయాటిక్స్ వాడద్దు --- డాక్టర్ల సూచన




ఫ్లూ జ్వరం వస్తే యాంటీబయాటిక్స్ వాడద్దు అని డాక్టర్ల సూచిస్తున్నారు. పరీక్షలు చేసి నిర్ధారించిన తర్వాతే ఏ వ్యాధికైనా వైద్యం చేయడం సాధ్యమని, నిర్ధారించకుండానే అనవసరంగా యాంటీబయాటిక్స్, డెంగీ లాంటి జ్వరాలకు నొప్పి నివారణ మందులు (పెయిన్ కిల్లర్స్ ) వాడటం అనర్ధాలకు దారి తీస్తుందని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం . వి .రావు తెలిపారు. నొప్పి నివారణ మందులతో వ్యాధి లక్షణాలు తగ్గినా రోగాలు తగ్గవని విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధుల తీవ్రత ఈ సారి ఎక్కువగానే ఉందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఫ్లూ తర్వాత న్యుమోనియా బారిన పడుతున్నారని వెల్లడించారు. ఫ్లూ వ్యాక్సిన్ వేసుకోకపోవడంతో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు బాధితులుగా మారుతున్నారన్నారు. ప్రస్తుతానికి మన ఇండియాలో మంకీపాక్స్ పై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, మనం శుభ్రత, వర్షాలు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే మన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఉండదని అమెరికాలోని వైద్యుల సూచన.

# విశ్వకర్మ పూజ 2024 సెప్టెంబర్ 17

విశ్వకర్మ పూజ సమీపిస్తున్నందున, ఆ రోజు పవిత్రమైన రోజుగా భక్తి మరియు ఆనందంతో జరుపుకోవడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది హస్తకళ యొక్క స్ఫూర్తిని గౌరవించాల్సిన సమయం మరియు రాబోయే సంవత్సరంలో శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు కోరుతుంది.

విశ్వకర్మ పూజ, దైవిక వాస్తుశిల్పి అయిన విశ్వకర్మకు అంకితం చేయబడిన పండుగ, భారతదేశం అంతటా గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం, విశ్వకర్మ పూజ సెప్టెంబరు 17, 2024 న వస్తుంది. ఇది ముఖ్యమైన సాంస్కృతిక మరియు సామాజిక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ముఖ్యంగా సృజనాత్మకత, నైపుణ్యం మరియు శ్రేయస్సు కోసం విశ్వకర్మ భగవంతుడిని పూజించే హస్తకళాకారులు, కళాకారులు మరియు ఫ్యాక్టరీ కార్మికులలో ఇది ముఖ్యమైనది. విశ్వకర్మ పూజ అనేది నైపుణ్యం. నైపుణ్యంతో పాటు కార్మికులు మరియు వర్గాల మధ్య ఐక్యత మరియు స్నేహ భావాన్ని పెంపొందిస్తుంది. ఇది రోజువారీ జీవితంలో సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు కృషి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యత మరియు పూజ:



నేడు విశ్వకర్మ జయంతి. మన వ్యాపారానికి ముఖ్యమైన పరికరాలు, కర్మాగారాలు మరియు యంత్రాలతో పాటు విశ్వ రూపశిల్పిగా పేరుగాంచిన విశ్వకర్మ భగవంతుడిని పూజించే హిందువులకు ఇది చాలా పవిత్రమైన రోజు. జీవితాలు. విశ్వకర్మ జయంతికి సంబంధించిన శుభ మహూర్తం మరియు ఆచారాలను మనం తెలుసుకుందాం.

విశ్వకర్మ పూజ హిందువులకు చాలా పవిత్రమైన పూజ . హిందూ గ్రంధాల ప్రకారం, భగవంతుడు విశ్వకర్మ దేవతల వాస్తుశిల్పి మరియు విశ్వం సృష్టించబడినప్పుడు, అతనికి బ్రహ్మన్ని రూపొందించే పని ఇవ్వబడింది. శివుని త్రిశూలం, శ్రీకృష్ణుని సుదర్శన చక్రం మరియు ద్వారకా

నగరంలో అతని రాజభవనం, ఇంద్రదేవుని స్వర్గం, శివుడు మరియు పార్వతి దేవతలకు బంగారు లంకా నగరం మరియు ఇతర దివ్య ఆయుధాలను నిర్మించిన ఘనత కూడా విశ్వకర్మకు ఉంది.

ఈ రోజున, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ పని ప్రదేశాలలో, కర్మాగారాలు, దుకాణాలు లేదా ఇతర సంస్థలలో విశ్వం యొక్క మొదటి వాస్తుశిల్పి లేదా ఇంజనీర్‌గా పరిగణించబడే లార్డ్ విశ్వకర్మను పూజిస్తారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి లేదా ఫిబ్రవరిలో వచ్చే మాఘమాసంలో త్రయోదశి రోజున విశ్వకర్మ జన్మించినట్లు ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి.

హిందూ మతంలో, విశ్వకర్మ ఆరాధన చాలా ముఖ్యమైనది. ఇంజనీర్లు, కళాకారులు, కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు, వడ్రంగులు, వాస్తుశిల్పులు మరియు శిల్పులకు ఈ రోజు చాలా ముఖ్యమైనది. వారు ఈ సందర్భంగా విశ్వకర్మను పూజిస్తారు మరియు వ్యాపారం మరియు పనితో సహా వారి అన్ని ప్రయత్నాలలో విజయం సాధించడానికి అతని ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. ప్రశంసలు మరియు కృతజ్ఞతలు తెలిపే ఈ పవిత్రమైన రోజున, మన ప్రపంచాన్ని ఆకృతి చేసే దైవిక కళను ప్రజలు గుర్తిస్తారు.

**విశ్వకర్మ జయంతి 2024లో**



**ముహూర్తం**

ఈరోజు భగవంతుడిని ఏ సమయంలోనైనా పూజించవచ్చు, అయితే విశ్వకర్మ భగవానుని ఆరాధించడానికి ఉదయం 9.50 నుండి 12.21 వరకు శుభముహూర్తం. శుభ సమయంలో ఏదైనా పూజ చేస్తే శుభ ఫలితాలు పొందుతారు.

**విశ్వకర్మ జయంతి నాడు ఆచారాలు**

విశ్వకర్మ జయంతి రోజున పొద్దున్నే లేచి స్నానం చేసి సూర్యోదయానికి ముందే శుభ్రమైన బట్టలు ధరించాలి. అప్పుడు ఎవరైనా మీ ఇల్లు, ఫ్యాక్టరీ, దుకాణం లేదా మీరు పూజ చేయాలనుకునే చోట శుభ్రం చేయాలి. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడానికి గంగాజలాన్ని ఉపయోగించండి. తర్వాత రంగోలిని తయారు చేసి విశ్వకర్మ విగ్రహాన్ని ఆలయంలో ఉంచాలి.

తరువాత, దేశీ నెయ్యి దీపం వెలిగించి, విశ్వకర్మ భగవానుడికి పుష్పాలను సమర్పించాలి. పూజ చేసేటప్పుడు "ఓం ఆధార్ శక్తే నమః", "ఓం కుమాయై నమః" మరియు "ఓం అనంతరం నమః" అనే మంత్రాలను జపించాలి. తరువాత, పూజలో మీ వ్యాపారానికి సంబంధించిన పరికరాలు, యంత్రాలు మరియు విడిభాగాలను పూజించాలి. జీవనోపాధి మరియు ఉత్పాదకతలో వాటి ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఉపకరణాలు, యంత్రాలు మరియు విడిభాగాలకు నివాళులర్పించాలి.

భక్తులు విశ్వం యొక్క దైవిక వాస్తుశిల్పి మరియు బ్రహ్మదేవుని కుమారుడైన లార్డ్ విశ్వకర్మను పూజిస్తారు. విశ్వకర్మ పూజ తమ చేతులతో సృష్టించడానికి మరియు నిర్మించడానికి పని చేసే వారి నైపుణ్యాలు, నైపుణ్యం మరియు సాధనాలను గౌరవిస్తుంది. పండుగ వేడుకలు కర్మాగారాలు మరియు పరిశ్రమలలో జరుగుతాయి, ఇక్కడ భక్తులు విశ్వకర్మ పూజ చేస్తారు. యంత్రాలు మరియు వారి వ్యాపారాలు సక్రమంగా పనిచేయడానికి విశ్వకర్మ ఆశీర్వాదం కోసం పూజలు చేస్తారు. ఈ సంవత్సరం, దృక్ పంచాంగం ప్రకారం విశ్వకర్మ పూజ సెప్టెంబర్ 16 న కూడా కన్యా సంక్రాంతి తో సమానంగా ఉంటుంది .

# విడుదలైన గంటల్లోనే బెస్ట్ సెల్లర్‌గా ట్రంప్ పుస్తకం 'సేవ్ అమెరికా'




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఆయన కొత్త పుస్తకం 'సేవ్ అమెరికా' విడుదలైన కొద్దిసేపటికే అమెజాన్‌లో బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది.

92.06 డాలర్ల ధర ఉన్నప్పటికీ, 'ప్రెసిడెంట్స్ అండ్ హెడ్స్ ఆఫ్ ది స్టేట్ బయోగ్రఫీస్' జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది,- మొత్తం జాబితాలో 13వ స్థానంలో ఉంది.

ఈ పుస్తకంలో ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలం,ప్రచార సమయంలోని ముఖ్యమైన సంఘటనలను వివరించారు.

జులై నెలలో పెన్సిల్వేనియాలో బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన గుర్తుంచుకుంటే, ఆ సమయంలో రక్తమోడుతున్న గాయంతో ఉన్నప్పటికీ, ట్రంప్ సత్వరంగా తేరుకుని వేదికపై పిడికిలి బిగించి'ఫైట్' అంటూ నినదించినప్పటి ఫొటో పుస్తక కవర్ పేజీపై ప్రింట్ చేశారు.

వివరాలు

'సేవ్ అమెరికా'లో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్యఘట్టాలు, పుస్తకంలో జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్‌తో ఉన్న ఫొటోలను కూడా చేర్చినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.

ట్రంప్ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ గురించి సమర్థన కూడా ఈ పుస్తకంలో ఉంది.

'సేవ్ అమెరికా'లో, తన గత పదవీకాలంతో పాటు, మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలనుకుంటున్నారో వెల్లడించారు.

పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.

ట్రంప్ తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ఈ పుస్తకాన్ని ప్రమోట్ చేసి, అందులోని ప్రతి ఫొటోను తానే ఎంపిక చేసినట్లు తెలిపారు.

విడుదలైన కొద్ది గంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లార్ గా నిలిచింది .

# హిందూ వివాహం

పెళ్ళి అనే పదానికి పెళ్ళి, వివాహం, పాణిగ్రహణం, కన్యాదానం, కల్యాణం, సప్తపది అనే పలు విధములుగా అర్థాలు ఉన్నాయి. ఆంగ్లభాషలోమ్యారేజి (Marriage) అని అంటారు. ఈ పదం మధ్య ఆంగ్ల పదమైన **marriage** నుండి వ్యుత్పత్తి అయింది. ఈ పదం మొదటగా సా,శ.పూ 1250-1300 లలో కనిపించినట్లు తెలుస్తుంది.

హిందూ వివాహం ఒక పవిత్ర కార్యం అని గతంలో గుర్తింపు నివ్వడం జరిగింది. అయితే 1956 లో హిందూ వివాహ చట్టం రూపొందించిన తరువాత, వివాహానికి ఒక ప్రత్యేకమైన ప్రక్రియ గానీ, విధానంగానీ చెప్పబడలేదు. అంతే కాక హిందూ మత ఆచారానికి గుర్తింపునివ్వబడింది. హిందూ మతంలో ఉన్న విభిన్న సామాజిక వర్గాలు వేరువేరు వివాహ పద్ధతులను ఆచరించడాం జరుగుతుంది. హిందూ వివాహపు సరైన గుర్తింపు కోసం మతాచారాలను పాటించడం ప్రధానం. హిందూ వివాహం చెల్లుబాటు అగుటకు ఈ క్రింది ఉదహరించిన పద్ధతులు పాటించాలి.

వరుడు 21సంవత్సరాలు, వధువు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. ఈ షరతును ఉల్లంఘించితే శిక్షార్హమైన నేరంగా పరిగణింపబడుతుంది.

వధూవరులకు గతంలోనే వివాహమైన పక్షంలో వారి భర్త లేదా భార్య జీవించి ఉండరాదు లేదా అట్టి వివాహం అమలులో ఉండరాదు. ఈ షరతును భిన్నంగా జరిగిన ద్వితీయ వివాహాన్ని బహుభార్యత్వం అనే నేరంగా పరిగణిస్తారు.

వధూవరులిద్దరూ వివాహానికి అనుమతి ఇవ్వగల మానసిక సామర్థ్యం కలిగి ఉండాలి. మానసిక వైకల్యం వివాహానికి కానీ, సంతాన వృద్ధికి గానీ ఆటంకమవుతుంది.

వధూవరులిద్దరూ తరచూ మానసిక వైకల్యానికి లేదా "ఎపిలెప్సీ" అనే మానసిక వ్యాధికి గురి అయి ఉండరాదు.

వధూ వరుల మధ్య నిషేధించబడిన స్థాయిలలో బంధుత్వం ఉండరాదు. అనగా ఒకరు వారి తల్లి నుండి మూడు తరాలు లేదా తండ్రి నుండి మూడు తరాలలో బాంధవ్యం కలిగి ఉండరాదు. అలాగే వధూవరులకు సపిండ బంధుత్వంలో ఒకే తరపు బంధువు పైస్థాయిలో ఉండరాదు. సోదర/సోదరి, పిన తండ్రి/మేనమామ, మేనకోడలు/కూతురు, మేనత్త/పినతల్లి/మేనల్లుడు/కుమారుడు, సోదరులు/సోదరీల సంతానముల మధ్య వివాహం నిషేధించబడింది. ఏ వ్యక్తి అయినా తన సోదరుడి భార్యను విడాకులైన తరువాత కూడా వివాహం ఆడరాదు. అయితే ఏ ప్రాంతములోనైనా, లేదా సామాజిక వర్గంలోనైనా అనాదిగా పాటిస్తూ వచ్చిన ఆచారం రీత్యా నిషిద్ధ స్థాయిలలో బంధుత్వం ఉన్నప్పటికీ వివాహం చేసుకోవచ్చు. అలాగే భార్య గతించిన వ్యక్తి, భర్త గతించిన మహిళను వివాహమాడవచ్చు.

కేవలం సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో ఒక దస్తావేజు రాసి నమోదు చేయించినంత మాత్రాన హిందూ వివాహం చెల్లుబాటు కాదు. వివాహానికి సంబంధించిన ఆచార క్రతువులు నిర్వర్తించనిదే ఆ వివాహం సక్రమమైనదిగా గుర్తించలేము. అదే విధంగా హిందూ వివాహాల రిజిష్టర్ లో అసలు వివాహం కార్యక్రమమే జరుపకుండా నమోదు చేసిన వివరాలు ఆ వివాహాన్ని చలామణి చేయవు. అయితే వివాహ కార్యక్రమం పూర్తి అయినాక హిందూ వివాహ రిజిష్టర్ లో వధూవరులు తమ వివాహ వివరాలను నమోదు చెయవచ్చు. ఈ రిజిష్టర్ లోని నమోదు చేయబడిన అంశాలు వివాహం వాస్తవంగా జరిగినట్లు సాక్ష్యంగా ఉపయోగపడతాయి. అందువల్ల ఇలా నమోదు చేయడం దంపతులిద్దరికీ ఉపయోగకరం.

ఆంధ్రప్రదేశ్ లో అన్ని వివాహాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35, మహిళా అభివృద్ధి, బాలలు, వికలాంగుల సంక్షేమ విభాగం తేది.24.09.2003 ద్వారా నిర్దేశిం-

చింది. హిందువులు 1955 నాటి హిందూ వివాహ చట్టంలో పేర్కొనబడిన విధానాల ద్వారా మాత్రమే కాక 1954 నాటి ప్రత్యేక వివాహాల చట్టం ప్రకారం వివాహం చేసుకోవచ్చు. అంతేకాక హిందూ మతాచార వివాహాన్ని కూడా ప్రత్యేక వివాహాల చట్టం పరిధిలో నమోదు చేసుకోవచ్చు. ఒక హిందూ మరొక హైందవేతర స్త్రీ పురుషుల మధ్య వివాహం ప్రత్యేక వివాహం చట్ట పరిధిలోకి వస్తుంది. స్త్రీ పురుషులిద్దరు తప్పనిసరిగా హిందువులు అయినపుడు మాత్రమే వారి వివాహం హిందూ వివాహ చట్టంలోని అంశాల ద్వారా నియంత్రించబడుతుంది.

హిందూ వివాహ సంప్రదాయం

ధర్మార్ధ కామమోక్షాల నాలుగు పురుషార్ధాలలో ఒకటైన కామాన్ని ధర్మ బద్ధం చేటానికి పెద్దలు, ఋషులు ఎంచుకున్న ఏకైక మార్గం వివాహం. వివాహ ప్రక్రియతో స్త్రీ పురుషుల కర్తవ్యం నిర్వహణా మార్గం సుగమం చేయబడింది. వివాహానంతరం స్త్రీ పురుషులకు అనేక సంప్రదాయక విధులు నిర్వహించే అర్హత కలుగుతుంది. ఉదాహరణగా బాలసారె నుండి వివాహం వరకు ఉన్నా అనేక సుసంస్కారములు జరిపించటానికి హిందూ ధర్మశాస్త్రం ప్రకారము వివాహం జరగని వారుకాని, వివాహానంతరం అనేక కారణాలవలన ఒంటరిగా మిగిలిన స్త్రీ, పురుషులయిననూ ఈ సంప్రదాయక కార్యక్రమములు నిర్వహించటకు అనర్హులు. దంపతులైన స్త్రీ పురుషులు మాత్రమే సంప్రదాయక విధి నిర్వహణకు అర్హులౌతారు. కనుక హిందూ సంప్రదాయంలో వివాహానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. తీర్ధయాత్రల సమయంలో చెప్పే సంకల్పం, దేవతామూర్తుల కళ్యాణము, సత్యనారాయణ వ్రతం, హోమం, యజ్ఞం, యాగం లాంటివి నిర్వహించటానికి గృహస్థు ధర్మపత్ని సమేతంగా జరపాలని నియమం ఉంది. వివిధ కులాలను బట్టి, ప్రాంతాలను బట్టి కొద్ది తేడాలున్నప్పటికీ, స్థూలంగా భారతదేశంలో జరిగే హిందూ వివాహాలన్నీ ఒక పద్ధతిలోనే ఉంటాయి.

తల్లిదండ్రుల అనుమతి లేకుండా 21 ఏళ్ళ లోపు వయసున్న యువతిని పెళ్లాడడం శిక్షార్హమైన నేరమని కర్ణాటక హైకోర్టు ప్రకటించింది.

హిందూ మత వివాహ విధానం[-మార్చు]

హిందూ ధర్మ శాస్త్రముల ప్రకారము పూర్వకాలములో వివాహము కావలసిన వధూవరుల ఇరువురు తరపున తల్లిదండ్రులు, పెద్దవారు, దగ్గరివారు, స్నేహితులు, హితులు లేదా బంధువులు ముందుగా వధూవరుల జాతక సమ్మేళనము లోని ముఖ్యమైన 17 జాతక వివరణ విభాగములు, 20 వింశతి (కూట) వర్గములు అనే వివాహ పొంతనములు చూసిన పిదప సంబంధము నిశ్చయించుకునేవారు. ప్రస్తుత కాలములో వారి వారి అభిరుచుల, అవసరాల, అలవాట్ల, అందుబాటు, అవసరార్ధం, అవకాశం, ఆర్థిక స్థితిగతుల, ఆకాంక్ష అయినదని పించుకునేందుకు, తదితరాల మేరకు సంబంధము కలుపుకొని నిశ్చయించు కుంటున్నారు. ప్రస్తుతము వివాహ సంబంధములు ఈ రోజుల్లో ఏకకుటుంబాలలో ఎక్కువగా ఆ కుటుంబములోని వారే నిశ్చయ నిర్ణయములు తీసుకోవడము అలవాటుగా మారుతూ ఆనవాయితీగా మారిపోయింది.

జీవితంలో మరపురానిది పెళ్ళి. ఇది స్త్రీ పురుషులకు జీవన మైత్రి నిచ్చునది. శారీరక మానసిక స్థితి గతులలో విడదీయరానిది. వివాహము సర్వమతాల వారికి, వారి వారి సంప్రదాయాలను అనుసరించి ఆమోదయోగ్యమైనది. హంగులతో ఆర్భాటాలతో వివాహము చేసుకొని ఆనందము పొందుట మన సామాజిక లక్షణము. వివాహం వల్ల ఆడ మగా ఇద్దరూ శారీరకంగాను, మానసికంగాను సుఖాన్నిపొందుతారు. పిల్లల కోసం, ఆస్తిపాస్తుల రక్షణ కోసం, వంశాభి వృద్ధి కోసం పెళ్ళి అవసరం అవుతంది. "క్రమ బద్ధమైన జీవితాన్ని ఆశచూపి పురుషుడినీ, భద్రతను భరోసాగా ఇచ్చి స్త్రీని, పెళ్ళి అనే తాడుతో గట్టిగా కట్టి పడేశాక ఇక వారివైపు చూడదు సమాజం. పెళ్ళికున్న పాత ధర్మాలు పాతబడ్డాయి, కొత్తవి రాలేదు" అన్నారు చలం.

# అమ్మలఁ గన్నయమ్మ

అమ్మలఁ గన్నయమ్మ, ముగురమ్మలమూలపుటమ్మ, చాలఁ బెద్దమ్మ, సురారులమ్మ కడుపాఱడి వుచ్చిన యమ్మ, తన్నులో నమ్మినవేల్పుటమ్మలమనమ్ముల నుండెడి యమ్మ, దుర్గ, మాయమ్మ, కృపాబ్ధి యిచ్చుత మహత్త్వకవిత్వ పటుత్వ సంపదల్!

అజరామరమై పోతన తపోవిభూతిలో ఆవిష్కృతమైన ఈ పద్యం "భాగవతులకు" అమృత బిందువు లాంటిదే కాదు అది అమృత సింధువు కూడా. అమ్మ అనడంలోనే అమృతమయ రసరమ్య ఆనంద హేల మనసులో లహరియై ప్రవహిస్తుంది. అమ్మలందరికీ అమ్మయు, సప్తమాతృకలను ప్రసవించిన మాతృమూర్తి, త్రిమూర్తులకు వారి కర్తవ్యంలో సహకరించేందుకు సృజింపబడిన సరస్వతి, లక్ష్మి, పార్వతులకే మూలకారణమైన తల్లి, అమ్మలందరిలో అధికురాలైన మహాజనని, రాక్షసత్వాన్ని అణచివేసి, విశ్వంలో శాంతిని నెలకొల్పే తల్లి, తనను నమ్ముకున్న దేవతామతల్లుల మనసులలో కొలువయే వాత్సల్యమూర్తియైన దుర్గాదేవి తాను కృపాసముద్ర. ఆమె నా సంకల్పాన్ని నిర్విఘ్నంగా పరిసమాప్తి చేయదగిన మహత్వ కవిత్వ పటుత్వ సంపదను ఇవ్వాలని ప్రార్థిస్తూ నమస్కరిస్తున్నాడు, పోతన.

ఈ భావన నేపథ్యంలో ఈ పద్యాన్ని విశ్లేషణ చేసుకుంటే ....

"అమ్మల" .... ఉన్నది ఒకే శక్తి. అదే ఆదిశక్తి. తనలాంటి ఆకృతులను సృజించాలనే సంకల్పం కలిగిన ఆదిశక్తియే తనను తాను స్త్రీ పురుష శక్తులుగా విభాగించుకున్నది. ఒకటి సృజన శక్తి.. దానినే పురుష శక్తి అన్నారు. రెండవది దానిని అంగీకరించి, ధరించి, భరించేది. దానినే స్త్రీ శక్తి అన్నారు. రెండింటి సమన్వయం వల్ల ప్రకటితమైన సృష్టి సమగ్రతను సాధించేందుకు ఆదారభూతమైన ఆదిశక్తిని స్త్రీ మూర్తిగా భావిస్తున్నాము. త్రిగుణములు (సత్వ రజః తమో) లేకుండా సృష్టి లేదు కాబట్టి త్రిగుణాన్విత శక్తి రూపిణిని "స్త్రీ" అన్నారు. స్త్రీ నుండి వెలుగు చూస్తుంది కాబట్టి సృష్టి అన్నారు. ఆకృతికి మూలమైనది "అమ్మ". అదే మహాశక్తి. ఆమే దుర్గ. మాతృత్వ గుణానికి, భావనకు కారణ భూతురాలు ఆమెయే. మనమారాధించే సకల దేవతామూర్తులలోనూ ప్రకాశించేది మాతృత్వభావన, వత్సలత ఆమెయే.

అన్ని భాషలలో అకారమే ఆద్యము. ఆ "అ" కారాన్ని భారతీయ సనాతన సంప్రదాయం "అమ్మ"ను చేసింది. అంటే అన్నింటికీ ఆద్యము "అమ్మే" అనే భావనను ప్రబోధిస్తుంది. ఈ పద్యంలో "అమ్మలు" అనడం సప్త మాతృకలను సూచిస్తుంది. (బ్రాహ్మీ, మాహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీ తథా వారాహీచైవ చేంద్రాణి చాముండా సప్తమాతరః). రాక్షససంహార క్రమంలో బ్రహ్మలోని "బ్రాహ్మీ" శక్తి, , విష్ణువు లోని "వైష్ణవి" శక్తి, మహేశ్వరునిలోని "మాహేశ్వరీ" శక్తి, కుమారస్వామిలోని "కౌమారి" శక్తి, యజ్ఞ వరాహస్వామిలోని "వారాహి" శక్తి, ఇంద్రునిలోని "ఇంద్రాణి" శక్తి, అమ్మవారి భ్రూమధ్యం నుంచి ఆవిర్భవించిన "చాముండీ" శక్తి ఆదిశక్తికి సహకరించాయి. ఆ శక్తులనే సప్తమాతృకలు అంటారు. నిజానికి ఈ ఏడు శక్తులే విశ్వాన్ని నిర్వహించే ఏడు రకాల మహా శక్తులుగా చెపుతారు. ఉన్నది ఒక్కటే.. అదే ఆదిశక్తి. దానిలోనుండి ప్రభవించిందే విశ్వం. విశ్వాన్ని నిర్వహించే క్రమంలో ఏకమే అనేకంగా విభజించుకున్న విధానం కనిపిస్తుంది.

సకల జీవులలోను ఉండే సహజమైన దయాస్వభావానికి ప్రతీకలే సప్తమాతృకలు. ఆ తత్వాన్ని వారి మనసులలో నిద్రలేపి అనుగ్రహించే తల్లి ఆమె. అనంతత్త్వంలో అవ్యక్త నాదమై ఉన్నది "బ్రాహ్మీ". ఇది సృజన శీలి. తేజోరూపంలో విశ్వమంతటా వ్యాప్తమై ఉన్నది "వైష్ణవి".

ఇది స్థితికి మూలం. సకల సృష్టిలో అహంకార రూపంలో వ్యక్తమయ్యే అనంత చైతన్యమే "మహేశ్వరి". ఇది లయం కావడమే ముక్తి. సాధనలో శుద్ధ చైతన్యాన్ని ప్రకాశింపచేసే జ్ఞానశక్తి "కౌమారి". జీవకోటి మనుగడకు అవసరమైన ఆహారాన్ని ఇచ్చేశక్తి "వారాహి". దుష్టశక్తులను నిగ్రహించగలిగిన ప్రతాపం, వీరత్వం, బలానికి ప్రతీక "ఐంద్రి". అనేకత్వ భావన నుండి ఏకత్వ భావనకు సాగే క్రమంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించే మానసిక శక్తికి సంకేతమే "చాముండి"

అంతేకాక.. యోగ మార్గంలో.. సాధకుని ఆధ్యాత్మిక సాధనలోని పురోగతి క్రమంలో జాగృతమయ్యే శక్తులను సూచిస్తున్నాయి, సప్తమాతృకలు. అంతటా చక్కగా వ్యాపించిన ఒకే శక్తి, సాధనాపరిణతిలో, వివిధములుగా ప్రకటింపబడిన లేదా వ్యక్తీకరింపబడిన స్థితులు లేదా స్థాయిలను సూచించేవే సప్తమాతృకలు.

"కన్న అమ్మ" అనడంలో ఆ సప్తమాతృకలను ప్రసవించిన లేదా వాటికన్నా గొప్పనైన లేదా వాటికన్నా ఆద్యమైన తల్లి అనే భావన సూచింపబడుతుంది.

"ముగురమ్మల మూలపుటమ్మ" అనడంలో "సృష్టి స్థితి లయములు" అనే కార్య నిర్వహణలో నియోగులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు సహాయకులుగా, సహచరులుగా నియమింపబడిన మహా సరస్వతి, మహా లక్ష్మి, మహాకాళి అనే త్రిశక్తులకు మూలమైన తల్లి అనే భావన నిక్షిప్తమై ఉంది.

" చా ల పె ద్ద మ్మ " అనడంలో "అనాది" లేదా "సనాతన"మైన శక్తి అనే భావన చెప్పబడింది. నిన్న ఉండె, ఈరోజు ఉన్నది, రేపు ఉంటుంది.

"సురారులమ్మ కడుపాఱడి బుచ్చిన అమ్మ" అనడంలో సురారులైన (దేవతల శత్రువులు) వారి తల్లికి గర్భశోకాన్ని కలిగించినది అనే భావన అలాగే సురలకు, అసురులకు కూడా ఆమెయే తల్లి అనే భావన కూడా కనిపిస్తుంది.

"తన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనంబుల నుండెడియమ్మ" అనడంలో తనను మనసులోపల ఎవరయితే ప్రగాఢంగా విశ్వసిస్తారో, అలాంటి వారు వేల్పులతో సమానులనియు వారి మనసులలో ఆమె ఉంటుందని తెలుస్తుంది. "మనసు" "నమ్మకం" ఈ రెండూ ఇక్కడ ముఖ్యమైనవి. మనసు సంకల్పానికి ఆలంబన నిస్తుంది. నమ్మకం దానిని బలోపేతం చేస్తుంది. సంకల్పం ఆసక్తిని పెంచుతుంది. ఆసక్తి అన్వేషణకు దారి తీస్తుంది. ఆసక్తి అక్కరతో జతకడితే శ్రద్ధ జనిస్తుంది. శ్రద్ధ వల్ల పట్టుదల వెలుగు చూస్తుంది. పట్టుదల బద్ధకాన్ని పారద్రోలుతుంది. దానితో తపన ఏకోన్ముఖమై తపస్సుగా సాగుతుంది. ఆది అంతం లేని ప్రయాణంలో ఏ బిందువునుండి ఆరంభమయిన సాధనయైనా అనంతం వైపు గమిస్తే మళ్ళీ ఆ బిందువు వద్దకే వస్తుంది. ఆది శక్తి నుండి ప్రకటితమైన ఏదైనా మళ్ళీ ఆ ఆదిశక్తిలోనే లయం కావాలి. ఆ సాధనలో పాంచభౌతిక శరీరం దివ్యతను (ప్రకాశాన్ని) సాధించాలి. అదే "వేల్పు" శబ్ద ప్రయోగానికి ప్రయోజనం. ప్రకాశవంతమైన సాధకుని సంకల్పంలో చెదరకుండా నిలిచి యుండేది అమ్మయే. ఆ అమ్మ సన్నిధానానికి చేరడానికి ఒక జన్మ సరిపోదు. ఎన్నో జన్మలలో ఎన్నో శరీరాలను ధరించాల్సి ఉంటుంది. శరీరాలను మార్చే క్రమంలో "స్థూల సూక్ష్మ కారణ మహా కారణ" శరీరాలను సాధకుడు త్యజించాల్సి ఉంటుంది. ఒక జాతి నుండి మరొక జాతికి లేదా ఒక స్థాయి నుండి మరొక స్థాయికి చేరేప్పుడు మన సంకల్పాన్ని జారకుండా నిలిపేది "దివ్య" శరీరం. ఆ శరీరంలో నిలిపి ఉంఛదగిన శక్తిని అనుగ్రహించే తల్లి కూడా ఆమెయే. అందుకే "వేల్పుటమ్మల మనమ్ముల నుండెడి అమ్మ" అన్నాడు.

"దుర్గ" అనడం ద్వారా... అదే మనకు రక్షణ (దుర్గ అంటే రక్షణ) అనే భావన ఒకటి... ఆ సంకల్పం దుర్గమమైనది... దాటరానిది అనే అర్థం మరొకటి. అమె ఎందుకు దుర్గ అయింది? "అమ్మల గన్న" అని ముందే చెప్పాడు. (అ+మల=అమ్మల) మల అంటే పర్వత రాజు కన్నటువంటి లేదా ఆ పర్వత రాజ పుత్రి అనే భావన. పర్వతా-

లు రక్షణ నిస్తావి. శత్రు దుర్భే-ద్యాలుగా నిలుస్తాయి. వాటిని అధిగమించడం అసంభవం కాకపోయినా సులువు కాదు.

"మాయమ్మ" అది నా స్వంతం అనే భావన ఉంది. అందులో ఆత్మీయత ఉంటుంది. ప్రేమపూర్వక అభిమానం, హక్కు ఉంటుంది. నాది నా వద్దనే ఉంటుందనే భరోసా ఉంటుంది. అలాంటి మా అమ్మ .... ఎలాంటిది అంటే కృపాబ్ధి లేదా కృపా సముద్రం... ఇచ్చుత.. ఇచ్చుగాక.... ఏమివ్వాలి...

"మహత్వ" మహత్వా-న్ని అంటే గొప్పదనాన్ని ఇవ్వాలి. "మహదహంకార పృథివ్యాప-తేజో వాయురా కాశా దావరణైరా-వృతే" అంటుంది మహాసంక-ల్పం. సృష్టికి ఆరంభం మహత్తే... దాని నుండే అహంకారము, పంచభూతాలు .. తదితరము-లు జనించాయి అంటారు. ఆ మహత్తు యొక్క అవగాహన తాను తెలుసుకోవాలి లేదా పం-చభూతాలను అహంకారాదుల-ను దాటి మహత్తును చేరాలి. అదే పెంజీకటి. అక్కడి నుండి కదిలితే ఆదిశక్తిలో లయమవడమే.

దానికి కావలసింది "కవిత్వ" దృష్టి. కవిత్వం అంటే నవ్యత. పైదంతా తనకు పరిచిత-మే.. అపరిచితమూ తాను ధరిం-చలేనిది, భరించలేనిది పెంజీ-కటికి ఆవల నున్నది. సాధారణ దృష్టితో అసాధారణతను సాధిం-చలేము. దృష్టి మారాలి... వ్యష్టి సమష్టిగా భావన చేయాలి. ఇం-తవరకూ తాను వేరు, సాధించ-వలసిన అమ్మ వేరు అనే ద్వైత భావనలో ఉన్న సాధకునిలో అద్వైత భావన పాదుకోవాలి. ఏది తనలో బలీయమౌతుందో దానిని సాధిస్తామనే సూత్రం ప్రకారం అద్వైత భావన నిండితేనే అనం-తత్త్వాన్ని దర్శించగలుగుతాము. అసాధారణమైన ఆ దార్శనికత పటుత్వ భావన లేదా పటిమ కలిగిన పట్టుదల కలిగిన మనసు నుండే జనించాలి. ఆ సంపదను అర్థిస్తున్నాడు, పోతన రూపంలో ఉన్న సాధకుడు. సంపదలు రెండు రకాలు. ఒకటి ప్రేయ-స్సును గూర్చేది. అది కాముక-తను ఆశ్రయించి ఉంటుంది. కాముకత భోగాసక్తితో మిళి-తమౌతుంది. కాబట్టి శాశ్వతం కాదు. మరొకటి శ్రేయస్సును ఇచ్చేది. కామ్య భావనలకు దూ-రమైనది. శాశ్వతమైన స్థిరమైన సంపదగా మన వెంట ప్రతి శరీరంతో అనుసరిస్తుంది. ఆ సంపదనే కోరుతున్నాడు, పోతన భావనలో నిలిచిన సాధకుడు. అమ్మలగన్న అమ్మ... అన్న పోతనగారి పద్యంలో కీల-కమైనది చివరగా ఆయన కోరినది... "మహత్వకవి-త్వ పటుత్వ సంపదల్". ఇందులో ఈ వరుస కూడా చాలా ప్రధానమైనది. అమ్మవారి బీజాక్షరాలు ఇవి అంటూ నారుమంచి అనం-తకృష్ణగారు చెపుతారు.

మహత్వము = ఓం;
కవిత్వము =ఐం;
పటుత్వము = హ్రీం;
సంపదల్ = శ్రీం;

కలిపి చదివితే 'ఓం ఐం హ్రీం శ్రీం' అన్న అమ్మ బీజాక్ష-రాలు అందరికి పారాయణ ఫలితము కలుగుతుంది. మంత్రాలు నిబంధించడం పూ-ర్వకవులు చాలా చేసారు ఇలా.

ఈ సకలశక్తులసమన్వయ రూపిణియైన ఆ పరాత్పరి, లలి-తాంబికకు నమస్కారములు.

---

## ఆరోగ్యమస్తు

ప్రస్తుత వాతావరణ పరిస్థితు-కనుగుణంగా ప్రజలంతా తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగరూ-కతతో ఉండాలి .

కరోనా వచ్చినప్పుడు తీసు కున్న జాగ్రత్తలే ఇప్పుడు కుడా పాటిస్తే డాక్టర్ల అవసరం ఉండదు. ప్రొద్దు-టే లేచి ధనియాలు, మిరియాలు, లవంగాలు, దాల్చిన చెక్క, జీల కర్ర అన్నీ పొడి చేసుకుని, అందులో తులిశాకులువేసుకు-ని కషాయం చేసుకుని తాగండి. హోటల్ కి వెళ్ళడం తగ్గించి, మంచి నూనెలు వాడుతూ, పళ్ళు తింటూ అందరూ ఆరోగ్యాన్ని కా-పాడుకోండి. ఏ సీసన్ లో వచ్చేవి ఆ పళ్ళు తింటే మంచిది. మన-స్సును ప్రశాంతంగా ఉంచుకోండి.

**అప్పుడు మీ ఆరోగ్య మీ చేతుల్లో!!**

# బ్రహ్మఖండం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



వేదవ్యాస మహర్షి రచించిన అష్టాదశ పురాణాలలో స్కాంద పురాణం ఒకటి. ఎనభైఎనిమిది వేల ఒక వంద శ్లోకములతో కూడిన ఈ పురాణం పురాణాలలోకెల్లా అతి పెద్దది.
ఈ పురాణం మహేశ్వర, వైష్ణవ, బ్రహ్మ, కాశీ, అవంత్య, నగర మరియు ప్రభాస అనే ఏడు (7) ఖండాలుగా విభజింపబడింది. అందులో మూడవ భాగమైన 'బ్రహ్మ ఖండం' మూడు ఉపఖండాలుగా విభజింపబడింది.
ఇదివరలో మన చైతన్యం సంకల్పబలం పత్రికా పాఠకులకు 'కాశీ ఖండం' అందించిన ప్రముఖ రచయిత శ్రీ పోచనపెద్ది వేంకట మురళీకృష్ణ గారు ఇప్పుడు 'బ్రహ్మఖండం' సమర్పిస్తున్నారు.
పాఠకులు ఈ పురాణ పఠన సదవకాశాన్ని వినియోగించుకుని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

-ఎడిటర్

12.వ. అధ్యాయం

మంగళ తీర్థ ప్రశంస

సీతాకుండంలో స్నానం చేసాక, మంగళ తీర్థానికి వెళ్ళి, స్నానం చేయాలి. అక్కడ స్నానం చేయడం వలన సంపద లభిస్తుంది. ఈ తీర్థాన్ని సేవించడానికి ఋషులు , ఇంద్రాది దేవతలు వస్తూ ఉంటారు. " ఈ తీర్థానికి సంబంధించిన ఒక వృత్తాంతాన్ని చెబుతాను శ్రద్ధగా వినమని సూతుడు ఈ విధంగా చెప్పాడు.

సోమ వంశంలో మనోజవుడు అను రాజు ఉండే వాడు. అతడు యజ్ఞ యాగాలు చేస్తూ, బ్రాహ్మణులను సత్కరిస్తూ శాస్త్రసమ్మతంగా రాజ్య పాలన చేస్తున్నాడు. శత్రువులు లేరు.సముద్ర తీరం వరకు

రాజ్యాన్ని విస్తరింప చేసాడు. అతనికి శత్రువులు లేరు.మనోజవునిలో అరిషడ్వర్గాలు పెరిగాయి. ఆతనిలో బుద్ధి మారిపోయింది. బ్రాహ్మణులదగ్గర పన్ను వసూలు చేసాడు. దేవాలయాల ధనాన్ని అపహరించాడు. భూములను ఆక్రమించాడు. ఈ విధంగా అనేక పాపాలు చేయడం వలన గోలభుడు అను రాజు చతురంగ బలాలతో మనోజవునిపైకి యుద్ధానికి వచ్చాడు. వారిరువురి మధ్య ఆరు నెలలు యుద్ధం జరిగింది. చివరికి గోలభుడు నెగ్గాడు. మొత్తం రాజ్యం గోలభుని వశం అయింది.

మనోజవుడు భార్యాబిడ్డలను తీసుకొని అరణ్యాలకు వెళ్ళిపోయాడు. కీకారణ్యంలో రాజు నడుస్తున్నాడు. కుమారుడు ఆకలి అని ఏడుస్తున్నాడు. ఎక్కడ ఆహారంలభించే అవకాశం లేదు. కనుచూపు మేర మానవ సంచారం కనబడటం లేదు. మనోజవుడు బిడ్డకు తిండి పెట్టలేకపోయినందుకు మిక్కిలి విచారించాడు. గతంలో తాను చేసిన పాపపు పనులు గుర్తుకు వచ్చాయి. ఈ కష్టాలనుండి గట్టెక్కితే అన్ని మంచి పనులు చేస్తాను , అన్ని దానాలు చేస్తాను, అని మనస్సులో మధన పడుతున్నాడు. ఆ బాధతో అతడు స్పృహ కోల్పోయాడు. అతని భార్య సుమిత్ర భర్తను చూసి పెద్దపెట్టున విచారిస్తోంది.

ఆదే మార్గంలో " పరాశరుడు" అను ముని అటుగా వెడుతూ ఆమెను చూసి దగ్గరకు వచ్చాడు. " నీవు ఎవరివి? ఎందుకు విచారిస్తున్నావు? " అని అడిగాడు. " మహర్షి! ఈతడు నా భర్త. ఈ బాలుడు చంద్రకాంతుడు " నా కుమారుడు, నా భర్త అయిన మనోజవుడు, గాలవుని చేతిలో ఓడిపోయి అడవుల పాలయ్యాడు. చివరికి కన్న కుమారుడికి అన్నం పెట్టలేని దుస్థితికి వచ్చి, ఆ విచారంలో మూర్ఛపోయాడు" అని సుమిత్ర పరాశరునికి విన్నవించింది. " నీవు బాధపడక. కొన్ని రోజులలో మీకు అన్ని శుభాలు కలుగుతాయి." అని పరాశరుడు,త్రయంబకుని మనస్సులో స్మరిస్తూ, మనోజవుని శరీరాన్ని తాకాడు. వెంటనే మనోజవుడు లేచి కూర్చున్నాడు. " మునీశ్వరా! నీ పాదలను సేవించడం వలన నా పాపాలు అన్ని నశించి పోయాయి. నా రాజ్యం శత్రువుల పాలయింది. నన్ను రక్షించు." అని ప్రార్థించాడు.

" రాజా! నీకు ఒక ఉపాయం చెబుతాను శ్రద్ధగా విను.రామ సేతువు దగ్గర గంధ మాదన పర్వతం ఉంది. అక్కడ సకల సంపదలను ప్రసాదించు మంగళ తీర్థం ఉంది. సీతా రాములు ఎల్లప్పుడు అక్కడ ఉంటారు. నీవు భార్యా, బిడ్డలను తీసుకొని అక్కడికి వెళ్ళు. ఆ తీర్థంలో స్నానం చేసి, పితృ కార్యాలు నిర్వహించు. సకల శుభాలు కలుగుతాయి" అని పలికి పరాశరుడు వారిని తీసుకొని మంగళ తీర్థానికి వెళ్ళారు. మూడు నెలలు అక్కడే ఉండి, తీర్థ విధులు నిర్వహించారు. పరాశరుడు తారక రామ మంత్రాన్ని మనోజవునికి ఉపదేశించాడు. మనోజవుడు నలభై రోజులు ఆ మంత్రాన్ని శ్రద్ధగా ఉపాశించాడు. ధనుస్సు, అమ్ములపొది, కత్తులు,డాలు, గద, రోకలి, ధనస్సు,ప్రత్యక్షమయ్యాయి. బంగారు ఆభరణాలు, కిరీటాలు, వైజయంతి మాల మొదలయినవవవి లభించాయి. దివ్యమైన వస్త్రాలు, రధాలు గుర్రాలు లభించాయి. రాజు ఆ దివ్యాభరణాలు ధరించి, సూర్యుడు వలే ప్రకాశిస్తున్నాడు. మహాముని బ్రహ్మాది దివ్య అస్త్రాలు ఇచ్చాడు. మనోజవుడు పరాశరుని ఆశీర్వచనాన్ని పొంది, సైన్యాన్ని తీసుకొని గోలభుని పైకి యుద్ధానికి వెళ్ళాడు. ఆయుద్ధం మూడురోజులు జరిగింది. నాలుగవ రోజున మనోజవుడు గోలభుని బ్రహ్మాస్త్రంతో సంహరించాడు. భార్యా బిడ్డలతోకలిసి తిరిగి రాజ్యానికివచ్చి ధర్మ బద్ధంగా రాజ్యాన్ని పాలించాడు. కొంతకాలంతరువాత కుమారునికి రాజ్యాన్ని అప్పగించి మంగళ తీర్థానికి వెళ్ళి సదాశివుని ప్రార్థిస్తూ ప్రాణాలు విడిచి పెట్టాడు. సుమిత్ర భర్తను అనుసరించి మోక్షాన్ని పొందింది. ఈ తీర్థాన్ని ప్రయత్నించి సేవించాలి. భక్తి, ముక్తి లభిస్తుంది. పాపాలు నశిస్తాయి.

స్కాంద పురాణంలోని బ్రహ్మ ఖండంలోని సేతు మాహాత్మ్యంలో " మంగళ తీర్థ ప్రశంస " అను పన్నెండవ అధ్యాయం సమాప్తం.

# జ్యోతిర్లింగ యాత్ర

ఐదవది`శ్రీ వైద్యనాథ జ్యోతిర్లింగం, వైద్యనాథ్ ధామ్



డా॥కె.రామానందం

శ్లో॥ పూర్వోత్తరే ప్రజ్వలికా నిధానే `
సదా వసంతమ్ గిరిజా సమేతమ్
సురాసురారాధిత పాదపద్మమ్
` శ్రీ వైద్యనాథం తమాహం
న మా మి ॥

ఈశాన్య దిక్కున ప్రజ్వలికా నదీతీరమున ఎల్లప్పుడు పార్వతీ దేవితో కూడి నివసించువాడు, దేవతల చేత, రాక్షసుల చేత పూజింపబడే పాదపద్మములు కలవాడు అయిన శ్రీ వైద్యనాథునికి నమస్కరించుచున్నాను.

అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలైన ద్వాదశ జ్యోతిర్లింగాలలో శ్రీ వైద్యనాథేశ్వర జ్యోతిర్లింగం ఒకటి. శ్రీ వైద్యనాథ్ క్షేత్రం గురించి కొంత వివాదం నడుస్తున్నది. మహారాష్ట్రలోని పర్లీ వైద్యనాథ క్షేత్రంలోని శివలింగమే జ్యోతిర్లింగమని ఈ ప్రాంతంవారు విశ్వశిస్తున్నారు. అయితే జార్కండ్ రాష్ట్రంలోని వైద్యనాథ్ ధామం నిజమైన వైద్యనాథ్ జ్యోతిర్లింగమని కొందరు పండితులు వాదిస్తున్నారు. జార్కండ్ రాష్ట్రంలోని వైద్యనాథ్‌కు 'దియోగర్' అని పేరు



ఉంది. పూర్వం ఈ ప్రాంతానికి దేవగృహమనే పేరుండేదట. కాలక్రమంలో దియోగర్‌గా మారిందని స్థానికుల కథనం.

పర్లీ వైద్యనాథ్ జ్యోతిర్లింగ ఆవిర్భావాన్ని గురించి పురాణాలలో రెండు గాథలు ఉన్నాయి. ఒక కథనం ప్రకారం లంకాధీశుడైన రావణాసురుడు పరమేశ్వరుని లంకకు తీసుకువెళ్లాలన్న కోరికతో కైలాసము చేరి అచ్చట తపస్సు చేస్తాడు. ఆ తపస్సులో భాగంగా తన పదితలలలో తొమ్మిది తలలను నరకుకుంటాడు. అతని తపస్సుకు మెచ్చిన సాంబశివుడు రావణునికి ప్రత్యక్షమై, తను లంకలో ఉండటం అసంభవమని, ప్రత్యామ్నాయంగా తన శివలింగాన్ని శ్రీలంకకు తీసుకువెళ్ళమని సూచిస్తాడు. అందుకు రావణాసురుడు అంగీకరించడంతో శివుడు తన లింగాన్ని లంకాధిపతికి ఇస్తూ, ఎట్టి పరిస్థితులలోను క్రింద పెట్టరాదని హెచ్చరిస్తాడు.

ఈ విషయం దేవతలకు తెలిసింది. వారు విష్ణువుకు మొరపెట్టుకున్నారు. విష్ణువు రంగంలోకి ప్రవేశిస్తాడు. శ్రీహరి గొల్లెల కాపరిగా రావణునికి కంటపడ్డాడు. ఈ లోపు వరుణదేవుడు రావణుని కడుపులో దూరి గొడవ చేయడంతో, మూత్ర విసర్జన తప్పనిసరి అవుటచే తన చేతిలోని శివలింగాన్ని గొల్లెల కాపరికి అప్పచెబుతాడు. తాను తిరిగి వచ్చేవరకు చేతిలోనే ఉంచుకోమనియూ, ఎట్టి పరిస్థితులలో దానిని క్రింద పెట్టవద్దని చెబుతాడు. కానీ రావణాసురుడు తిరిగి వచ్చే లోపల శివలింగ బరువును తట్టుకోలేక ఆ బాలుడు భూమి మీద ఉంచుతాడు.



రావణాసురుడు శివలింగాన్ని భూమి మీద చూసి, దానిని తిరిగి తన చేతిలోకి తీసుకొనుటకు ఎంత ప్రయత్నించినప్పటికి కుదరదు. విసుగు చెందిన రావణుడు శివలింగాన్ని అక్కడే వదిలేసి లంకకు వెళతాడు. ఆ తరువాత బ్రహ్మ, విష్ణువులు స్వయంగా ఇక్కడకు వచ్చి శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశారు.

భూలోకవాసులు తమ కర్మఫలం వల్ల దీర్ఘవ్యాధులకు గురి అవుతున్నారు. వారి రోగాలు మాయమగునట్లు అనుగ్రహించమని పరమేశ్వరుని వేడుకుంటారు. వారి కోరికను మన్నించి పరమేశ్వరుడు వైద్యనాథుడిగా అక్కడే స్థిరపడినాడని ఋషివాక్యం. పూర్వం పర్లీ గ్రామంలో ఒక వైద్యుడు, ప్రజల వ్యాధులను నయం చేయడంలో శివుని అనుగ్రహం కోసం తపస్సు చేశాడని, ఆ భక్తుని తపస్సుకు పరమేశ్వరుడు ప్రసన్నుడై మానవుల శారీరిక, మానసిక వ్యాధులను నయం చేయడం కోసం అక్కడ జ్యోతిర్లింగ రూపంలో వెలిసాడంటారు. పర్లీ గ్రామ పరిసర ప్రాంతంలో ఆయుర్వేద మూలికలు చికిత్స నిమిత్తం

విరివిగా లభిస్తున్నాయి. ఆ ప్రాంతానికి వైద్యనాథ్ అని పేరు పెట్టడం సమంజసంగా ఉంది.

ఇచ్చుటనే మార్కండేయుడు శివలింగాన్ని పూజించి, మృత్యు పాశం నుంచి తప్పించుకుని చిరంజీవిగా మారాడు. సత్యవంతుని సతీమణి సావిత్రి తన భర్తను శివానుగ్రహంతో బ్రతికించుకున్న పుణ్యక్షేత్రం కూడా ఇదే అంటారు. శివ భక్తులందరుకు అత్యంత పవిత్రమైన క్షేత్రంగా ఈ వైద్యనాథ్ ఆలయం మారింది. ఆలయ దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు దేశం నలుమూలల నుంచి వస్తుంటారు.

ఈ ఆలయాన్ని 18వ శతాబ్దంలో ఇండోర్ నుండి పరిపాలించిన హోల్కార్ మహారాణి అహల్యాదేవి పునరుద్ధరించింది. ఆమె అనేక దేవాలయాలను పునర్మించి చరితార్థురాలైంది. ఇచ్చుట దేవాలయ ప్రాంగణంలో, దేవాలయానికి ఆమె చేసిన సేవలకు చిహ్నంగా ` ఆమె శిలా విగ్రహం ఉంది. వైద్యనాథ్ క్షేత్రం ` శివ క్షేత్రమే కాదు హరిహర క్షేత్రం కూడా. ఇక్కడ శంకరుడు విగ్రహంతో పాటు కృష్ణ పరమాత్మ విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడ శివుని ఉత్సవాలతో పాటు కృష్ణుడి ఉత్సవాలు కూడా నిర్వహిస్తారు. శివ, విష్ణువుల సంగమ క్షేత్రం ఇది. ఇక్కడ పూజలలో భిన్నంగా శివుని తులసిదళాలతోనూ, విష్ణువును బిల్వపత్రాలతో పూజిస్తారు. ఇచ్చుట శివకేశవుల మధ్య బేధం లేదని తెలుస్తుంది.

దేవాలయ గర్భగుడికి ముందు విశాలమైన ప్రాంగణం ఉన్నది. ఈ ప్రాంగణం నుంచే లింగ దర్శనం చేసుకోవచ్చు. వైద్యనాథ శివలింగం సాలగ్రామ రూపంలో నున్నగా, మృధువుగా ఉంటుంది. లింగాన్ని అందరూ స్పృశించవచ్చు. భక్తులు భక్తి ప్రపత్తులతో శివలింగానికి తల ఆనించి భక్తితో స్పృశించి తన్మయత్వం చెందుతారు. ఈ దేవాలయం ఎత్తైన ప్రదేశంలో రాతితో కట్టబడిరది. మందిరం నలువైపులా బలమయిన ఎత్తైన గోడలు ఉన్నాయి. మందిరం బయట పెద్ద దీపస్తంభం ఉంది. ఈ ఆలయ నిర్మాణం ప్రత్యేకత వల్ల ఇక్కడ చైత్ర, ఆశ్వీయుజ మాసాలలో సూర్యోదయ సమయంలో సూర్యకిరణాలు నేరుగా శివలింగంపై పడతాయి.

దేవ దానవులు అమృత మథన ప్రయత్నంలో వెలువడిన అమృత ధన్వంతరి, రత్నాలను విష్ణుమూర్తి ఇక్కడ దాచాడట. దానవులు లింగాన్ని స్పృశించి, అమృతాన్ని పొందటానికి ప్రయత్నిస్తే లింగం నుండి అగ్నిజ్వాలలు వెలువడినాయట. దేవతలు లింగాన్ని ముట్టుకున్నప్పుడు అమృతం బయటకు వచ్చిందట. ఈ లింగంలో ధన్వంతరి అమృతం దాగి ఉండడం వల్ల ఈ లింగానికి ధన్వంతరి లింగమని, అమరేశ్వర లింగమని కూడా పేర్లున్నాయి.

ఈ ఆలయ ప్రాంగణంలో అనేక ఆలయాలు ఉన్నాయి.అందులో ముఖ్యమైనది గణేశ్ మందిరం, కాలారామ్ మందిరం, కాలరాత్రి దేవి మందిర్, గోరారామ మందిరం, గోపీనాథ మందిర్, శంకర్ మందిర్, శనేశ్వర మందిర్, బాలాజీ మందిరం ముఖ్యమైనవి.

ఇక్కడ సంవత్సరం పొడుగునా, అనేక ఉత్సవాలు జరుగుతాయి. అన్ని క్షేత్రాలలో మాదిరి ఇక్కడ శివరాత్రి ఉత్సవాలు, విజయదశమి, శ్రావణమాసం తదితర సందర్భాలల్లో కూడా ఇక్కడ విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహింపబడతాయి. వేలాది మంది భక్తులు ఉత్సవాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం ఒక ఆనవాయి. ఇక్కడ అమ్మవారి పేరు జయ దుర్గ

త్రిపుర సుందరీ దేవి. ఈమె స్థావరాన్ని అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా ఇక్కడ వారు భావిస్తారు. ఇక్కడ సతీదేవి హృదయం పడిరదని స్థానికులు విశ్వాసం.

ఇక్కడకు వచ్చిన యాత్రికులు, పర్లీ వైద్యనాథ్‌కు 26 కి.మీ దూరంలో ఉన్న 'జోగాయ్' అమ్మవారి పుణ్యక్షేత్రాన్ని తిలకించుటకు వెడతారు. 'జోగాయ్' చూడవలసిన ప్రదేశం.

పర్లీ వైద్యనాథ్ ఆలయంలో పూజలు, అభిషేకాలు ఉదయం 5గ॥లకు ప్రారంభమై రాత్రి 9గం॥లకు వరకు జరుగుతాయి. ఆలయాన్ని దర్శించడం ఒక మహాద్భాగ్యం. ఈ జ్యోతిర్లింగ దర్శన, స్పర్శ వల్ల శారీరక, మానసిక, దీర్ఘకాల రుగ్మతలు నయమవుతాయని భక్తుల విశ్వసిస్తారు. అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వచ్చి పరమేశ్వరుని సేవిస్తారు. ఇక్కడ జ్యోతిర్లింగ అనుగ్రహంవల్ల తమ వ్యాధులు మాయమయనాయని చెప్పుకునే భక్తులు చాలామంది కనిపిస్తారు.

జార్ఖండ్ రాష్ట్రంలోని వైద్యనాథ్ ధామ్: జార్ఖండ్ రాష్ట్రంలోని వైద్యనాథ్ ధామ్‌లోనే నిజమైన వైద్యనాథ్ జ్యోతిర్లింగం ఉన్నదని అచ్చట పండితులు చెబుతున్నారు. కొన్ని దాఖలాలు పురాణాలలో ఉన్నట్లు వాదిస్తున్నారు. జగద్గురు శంకరాచార్యుల వారు పూర్వోత్తర ప్రాంతంలో ఉన్న క్షేత్రమే అసలైన వైద్యనాథ్ క్షేత్రంగా చెప్పినట్లు అక్కడ పండాలు చెబుతున్నారు. ఈ క్షేత్రం చాలా ప్రాచీనమైనది. త్రేతా యుగంలో శ్రీరాములువారు సీతా, లక్ష్మణ సమేతంగా వేంచేసి ఇచ్చటి జ్యోతిర్లింగాన్ని పూజ చేశారంటారు.

ఈ జ్యోతిర్లింగావిర్భావాన్ని గురించి పురాణాలలో ఒక కథ ప్రచారంలో ఉంది. రావణాసురుడు శివునిమెప్పించి లంకకు పిలుచుకెళ్లాలన్న ఉద్దేశంతో ఘోర తపస్సు ఆచరించాడు. రావణాసురుని ముందు ప్రత్యక్షమై, తను లంకలో ఉండడం అసంభవమని ప్రత్యామ్నాయంగా శివలింగాన్ని శ్రీలంకకు తీసుకు వెళ్ళమన్నాడు. రావణుడు శివలింగాన్ని తన హస్తాలలో ఉంచుకొని పయనిస్తున్నసమయంలో,కాలకృత్యాలు తీర్చుటకు ఒకచోట ఆగి అక్కడ బ్రాహ్మణుని వేషంలో ఉన్న విష్ణువుకు శివలింగాన్ని ఇచ్చి దాన్ని ఎట్టి పరిస్థితులలో నేలపై పెట్టవద్దాన్నాడు. కానీ ఆ బ్రాహ్మణ బాలుడు శివలింగాన్ని క్రింద పెట్టి వెళ్ళిపోతాడు. రావణుడు వచ్చి శివలింగాన్ని లేపేందుకు ఎంత ప్రయత్నించినా కుదరక, నిరాశ చెంది తన రాజ్యాన్ని చేరుకుంటాడు. ఆ తరువాత ఇచ్చట శివునికి వైద్యనాథుడని పేరు వచ్చింది. అశ్వీని దేవత ఒకప్పుడు వేదగ్రస్తుడయ్యాడు. పరమేశ్వరుడే అతని అనారోగ్యాన్ని తొలగించి పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించాడట. దేవతల వైద్యునికే ఆరోగ్యాన్ని చేపట్టిన గొప్ప వైధ్యునిగా ఈ స్వామిని భక్తులు కొలుస్తుంటారు. ఈ స్వామిని పూజిస్తే రోగాలు నయమవుతాయని స్థానికుల నమ్మకం. ఈ క్షేత్ర పరిసరాలలో అనేక వనమూలికలు లభిస్తాయి.

వేరొక కథనం ప్రకారం, బైజా అనే గొర్రెల కాపరి ఇచ్చటి పరమేశ్వరుని అత్యంత భక్తితో కొలిచేవాడు. అతని భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై బైజాని వరం కోరుకోమన్నాడట,` తన ఆవులు ఎక్కువగా పాలు యిచ్చేటట్లు చేయమన్నాడు. మరో వరం కోరుకోమన్నాడు శివుడు. ఇక్కడ పరమేశ్వరుని పేరుకు ముందు తన పేరు ఉండేటట్లు, తన తల్లి సలహాపై అడిగాడు. అందుకు

శివుడు సమ్మతించడం వల్ల ఇక్కడ దేవుడికి బైజునాథ్ అని పేరు వచ్చింది. కాలక్రమంలో ఆ పేరు వైద్యనాథ్ అయ్యిదంటారు.

ఆలయంలో బహుళ సంఖ్యలో పండాలు ఉన్నారు. అన్ని రాష్ట్ర యాత్రికులకు ఆ ఆ రాష్ట్ర పండాలు కనిపిస్తుంటారు. దేవాలయ దర్శనానికి మూడు వైపులా మూడు ద్వారాలు ఉన్నాయి. దక్షిణ ద్వారం లేదు. ఇచ్చట రోజూ పదివేల మందికి పైగా స్వామిని దర్శించు కొనుటకు వస్తుంటారు. సోమవారము, శ్రావణమాసంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించి బిల్వపత్రాలు, పూలు, జిల్లేడు పూలు, పంచామృతాలతో పూజలు చేస్తారు. లింగం చుట్టూ ప్రదిక్షణలు చేసి స్వామి వారిని స్పృశించి పునీతులుమైనట్లుగా భావిస్తారు. దర్శించవచ్చిన భక్తులు ప్రథమంగా ఆలయానికి ఉత్తర దిశలో ఉన్న చెరువులో (శివగంగ) స్నానమాచరించి, శుచి, శుభ్రతలతో ఆలయానికి కావిడి (కన్వర్) ప్రదక్షిణ ఆచరించటం ఒక అలవాటు. రెండు మీటర్ల పొడవున్న ఒక వెదురు కర్రకు రెండు వైపులా చిన్న వెదురు బుట్టలుంటాయి. వాటిలో సీసాల్లో, మట్టి పాత్రల్లో



నీరు పెట్టుకుని దేవాలయం చుట్టూ భక్తులు ప్రదకిణం చేస్తుంటారు. కొంతమంది డప్పులు కూడా కొడుతూ భక్తులను అనుసరిస్తారు. నూతన వధూవరులు పరమశివుని ఆశీస్సులు నిమిత్తం మందిరం చుట్టు ప్రదక్షిణలు చేస్తుంటారు. అభిషేకాలు, పూజలు ఉదయం ఐదుగంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరుగుతుంటాయి.

వైద్యనాథ్ క్షేత్రాన్ని ఒక శక్తి పీఠంగా భావిస్తున్నారు. సతీదేవి హృదయభాగం పడిరదంట. ఇచ్చటి మందిరానికి ఎదురుగా ఉన్న దేవాలయమే శక్తిపీఠం. ఆలయం పడమర వైపున బగ్లాదేవి మందిరాన్ని శక్తిపీఠమని కొందరు అంటున్నారు. ఈ దేవాలయ శిఖరాలు చాలా ఎత్తైనవి. దేవాలయ శిఖర కలశం బంగారు తాపడంతో మెరుస్తూ ఉంటుంది. కలశంలో చంద్రకాంతమణి ఉన్నదని, దానిని కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ఉంచుతారని చెబుతారు. కష్టాలు తొలగి పోవడానికి, ఆరోగ్యానికి, సంపదలకు వైద్యనాథుని వేడుకుంటే నెరవేరుతాయి.

వృశ్చిక రాశి వారికి వైద్యనాథేశ్వర లింగం పూజ లింగం. ఈ రాశికి కుజుడు అధిపతి. వృశ్చికం వైద్యవృత్తికి, శస్త్ర చికిత్సలకి కారణభూతమైన రాశి వైద్యనాథేశ్వరుని దర్శించడం, పూజించడం కొరకు మంగళవారం ఉత్తమమైన రోజు. ఈ రాశివారు "పూర్వోత్తరే..... తమాహం నమామి" అనే శ్లోకాన్ని పఠిస్తే శివుని కృప అపారంగా లభిస్తుంది.

ఆలయానికి చేరువలో కొన్ని దర్శనీయ స్థలాలు ఉన్నవి. నవదుర్గ ఆలయం, కుండేశ్వరి ఆలయం, తపోవన్, త్రికూట పర్వతం, నందన్‌పహాడీలు, వీటిని బస్సులు లేక ఆటోలలో చూడవచ్చును. వారణాసి నుంచి వైద్యనాథ్‌కు రైలు సౌకర్యం ఉంది.

# సంభాషణ సంస్కృతం



దుర్గాప్రసాదరావు

**Unit-1**

अद्यतन **(adyatana) (ఈనాటి) )—**श्वस्तन **(shvastana ) (రేపటి) –** ह्यस्तन **(నిన్నటి) (hyastana) —** पूर्वतन **(ప్రాచీనమైన) (purvatana) —**इदानीन्तन **(idaaneentana) (ఇప్పటి)**

अद्यतन **the period of a current day.(Of today)—**श्वस्तन **future (tomorrow's)** ह्यस्तन **(of yesterday)—**पूर्वतन **0lden—**इदानीन्तन **present, momentary, of the present moment.**

**SOME EXAMPLES:**

1. एष: अद्यतन: पाठ: **ఇది ఈనాటి పాఠము (This is today's lesson)**
2. स: ह्यस्तन: पाठ: **అది నిన్నటి పాఠము (That is yesterday's lesson)**
3. एष: श्वस्तन: पाठ: **ఇది రేపటి పాఠము (This is tomorrow's lesson)**
4. एषा अद्यतना पत्रिका **ఇది నేటి పత్రిక (This is today's magazine)**

1.सा ह्यस्तना पत्रिका **అది నిన్నటి పత్రిక ( That is yesterday's magazine)**
2.एषा श्वस्तना पत्रिका **ఇది రేపటి పత్రిక ( This is tomorrow's magazine)**
3.एतत् गृहं पूर्वतनम् **ఈ ఇల్లు పాతది ( This house is of ancient times)**
4.अयं व्यवहार: इदानीन्तन: **ఈ వ్యవహారం ఇప్పటిది (This affair is of present times)**

**Unit-2**

गत x आगामि

गत = **any thing past or done (జరిగిపోయిన )**
आगामि= **coming , future (రాబోయే)**

**SOME EXAMPLES:**

1. गतदिने अहं वैद्यस्य समीपं गतवान् || आगामिदिने शस्त्रचिकित्सा भविष्यति || నిన్న నేను వైద్యుని దగ్గరకు వెళ్ళితిని . రేపు ఆపరేషను జరుగును .

**I went to the doctor yesterday. Operation will be held tomorrow.**

2. अहं गतमासे ' चेन्नै ' नगरे आसम् || आगामिमासे अहं 'मुम्बै' नगरं गमिष्यामि|| **గత నెల నేను చెన్నైలో ఉంటిని. రాబోయే నెలలో నేను ముంబైలో ఉందును. I was there in Chennai last month. I will go to Mumbai next month.**

3. गतदिने वर्ष: अधिक: आसीत् || अत: आगामिदिनपर्यन्तं पाठशालाया: विराम: प्रकटित: || నిన్న **వాన బాగా కురిసింది . అందువల్ల రేపటివరకు పాఠశాలకు సెలవు ప్రకటింప బడింది . .**

**There was heavy rain yesterday. Therefore it is announced to close the school till tomorrow.**

अहं गतदिने आगतवान् अत: आगामिदिनपर्यन्तं तत्र स्थास्यामि ||

**నేను నిన్న వచ్చాను అందువల్ల రేపతివరకు ఇక్కడే ఉంటాను .**

**I came yesterday; therefore I shall stay there till tomorrow.**

**Unit-3**

यदा—तदा

यदा = **whenever (ఎప్పుడో)**

तदा = **then (అప్పుడు )**

**SOME EXAMPLES:**

यदा अध्यापक: आगच्छति तदा परिक्षा भवति ||

**ఎప్పుడు అద్యాపకుడు వచ్చునో అప్పుడు పరీక్ష జరుగుతుంది .**

**The examination takes place when the teacher comes.**

यदा मम मित्रम् आगमिष्यति तदा अहं चलनचित्रं द्रक्ष्यामि||

**నా మిత్రుడు ఎప్పుడు వస్తే అప్పుడు నేను సినిమా చూస్తాను**

**I shall see the movie when ever my friend comes.**

यदा अध्यक्ष: आगतवान् तदा सभाया: प्रारम्भ: अभवत्

**ఎప్పుడు అధ్యక్షుడు వచ్చారో అప్పుడు సభ ప్రారంభమైంది.**

The meeting had commenced on the arrival of the president.

यदा विपत्तिः संभवति तदा अप्रमत्ततया वर्तितव्यम्

**ఎప్పుడు కష్టం కలుగుతుందో అప్పుడు అప్రమత్తంగా ఉండాలి .**

**When ever there is adversity then one must behave cautiously.**

**Unit – 4**

भूतकालः (स्म) = **used to**

**SOME EXAMPLES:**

**1.** अहं बाल्ये पाठशालां पद्भ्यां गच्छामि स्म ||

**(In my child-hood I used to go to school on foot).**

**2.** मम पिता मां पाठयति स्म ||

**(My father used to teach me).**

**3.** मम माता मां प्रेम्णा लालयति स्म ||

**(My mother used to treat me with love and affection).**

**4.** अहं मम मित्रैः सह क्रीडामि स्म

**(I used to play with my friends).**

**5.** मम भगिनी मां निन्दति स्म

**(My sister used to chide me).**

**6.** मम अध्यापकाः पाठनस्य अनन्तरं मां ग्रन्थालयं प्रति प्रेषयन्ति स्म ||

**(My teachers used to send me to library after teaching).**

संस्कृतश्लोकः **(SANSKRIT SLOKA)**

काव्यशास्त्रविनोदेन कालो गच्छति धीमताम्

व्यसनेन च मूर्खाणां निद्रया कलहेन वा

**Kaavya shaastravinodena**

**kaalo gacchacti dheemataaM**

**vyasanena cha murkhaaNaaM**

**nidrayaa kalahena vaa**

**Intellectuals spend their time by enjoying the taste of reading kavyas and studying Sastras. On the contrary foolish people spend their time by indulging themselves in bad habits, by sleeping and by quarreling with others.**

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి - చైతన్యం సంకల్పబలం




జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హై దరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ( జీజే హెచె ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ళ స్థలాలపై సిఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ వెంటనే జివో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. సెప్టంబర్ 6 వ తేదీన చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి, తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తరువాత తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ, ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008 లో ఏర్పడిన తమ సొసైటీ కి కూడా రేవంత్ రెడ్డి ఇళ్ల స్థలం



ఇస్తారన్న విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీ కి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకు ఇచ్చేలా ప్రకటన చేయాలని సీఎం ను కోరారు. నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రభుత్వం ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం కోరింది. ఈ సందర్భగా పలు తీర్మానాలను సమావేశంలో ఆమోదించడం జరిగింది.

ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పులి పలుపుల ఆనందం, సీనియర్ జర్నలిస్ట్ మధుసూదనరావు, మహిళా జర్నలిస్టులు నాగవాణి, తీగవరపు శాంతి తదితరులు పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పబ్లిషర్ మరియు ఎడిటర్ తీగవరపు శాంతి మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు జర్నలిస్టులు ఇంకా అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, ముఖ్యంగా వారికి పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే హెల్త్ కార్డుల పరిధి కార్పొరేట్ ఆసుపత్రులకు విస్తరించే విధంగా చేయాలని, బస్ పాసుల తో పాటు మెట్రోకి పాస్ ల సౌకర్యం కల్పించాలని అన్నారు.



ప్రత్యేక అతిధులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ ఆనం చిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాల సమస్యలతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్య మంత్రి చెప్పిన ప్రకారం చేతల్లో చూపించాలని, లేదంటే గత ప్రభుత్వం మాదిరిగానే జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

# ఆచార్యదేవోభవ



**ఎలెక్ట్రాన్**

ఆకాశం చిల్లు పడేటట్లుగా అకాల వర్షం రెండు రోజులనుంచి కురుస్తోంది. ఆరేళ్లక్రితం కట్టిన ఆ కొత్త సాంకేతిక కళాశాలలో పై అంతస్తుల తరగతి గదుల్లో నిర్మాణ కౌశలం లేని కారణంగా, అశ్రద్ధ కారణంగా, లేదా అవినీతికి నిదర్శనంగా గోడలమీద జలచిత్రాలు రూపొందాయి. పై కప్పు కాంక్రీటు చర్మంలోంచి వాన నీరు స్వేద బిందువుల్లా దిగజారి చాలాచోట్ల బల్లల్నీ, కుర్చీలనీ తడుపుతోంది. కళాశాల పాలనాధికారి కోదండం భాగస్వాములలో ఒకరు. “వర్షాలు తగ్గనీయండి, బాగులు చేయించే ఏర్పాట్లు చూస్తాను. భవనం కట్టినవారు మా బంధువర్గం లోని వారే! అందుకని గొంతుకలు చించుకొని అరిచే అవకాశమూ లేదు! ప్రయోజనమూ లేదు. మీరే ఎలాగో విద్యార్థులకి నచ్చచెప్పి కోర్సులు పూర్తిచేయించండి!” అని బాధ్యతను కళాశాల ప్రధానాచార్యణి సులోచన నెత్తిమీద పెట్టేశాడు. ఏడాదిలో ద్వితీయార్ధభాగపు పరీక్షలు నెలరోజుల్లో జరగాల్సి ఉంది. విద్యార్థినీ, విద్యార్థుల వసతిగృహాలు కళాశాల ప్రాంగణంలోనే ఉన్నా, హాజరు మట్టుకు కుండబోత వర్షాల సాకు మూలంగా పల్చబడిపోయింది. పాఠ్యాంశాలు పూర్తి కావడానికి ఇంకా పక్షం రోజులు అధమం కావాలి. పరీక్షల తయారీ కోసం విద్యార్థులు ఆనవాయితీగా కనీసం పది రోజులు తరగతులకు అనధికారమైన సెలవు తీసేసుకొంటారు. పై అంతస్థులో పది తరగతి గదులున్నాయి. వాటిలో కనీసం మూడు వందల మందికి తరగతులు జరుగుతాయి. సులోచన తరగతుల్ని సమావేశ మందిరాలకీ, ప్రయోగశాలలకీ, ఆచార్యుల గదులకీ తక్షణం మార్పించి, వసతి గృహాలకి తానే స్వయంగా వెళ్ళి విద్యార్థులను తరగతులకి హాజరు కమ్మని హితవు పలికింది. వసతి గృహాల పై అంతస్తుల్లోని గదుల్లోనూ కుండపోత వర్షం కారణంగా అదే పరిస్థితి. దిగువ అంతస్తుల గదుల్లోని వారిని పైగదుల్లోని వారికి ఆశ్రయం కల్పించవలసిందిగా కోరింది. ఆస్ట్రేలియానుంచి వచ్చిఈ ఉద్యోగాన్ని స్వీకరించిన సులోచన రెండుసంవత్సరాల లోపుగానే కళాశాల విద్యాస్థాయీ ప్రమాణాలని ఎంతగానో అభివృద్ధి పరిచిన కారణంగా, విద్యార్థులకు ఆమె మాటమీద ఎంతో గౌరవం. అటు వసతి గృహాల్లో విద్యార్థులు సర్దుకొన్నారు. ఇటు తరగతుల హాజరు ఒక్కసారిగా పుంజుకొంది.

కళాశాల ప్రధానాచార్యణి సులోచన ఆలోచనలో పడిపోయింది. ప్రభుత్వ భవననిర్మాణాల్లో, వసతి నిర్మాణాల్లో, ప్రాజెక్టుల నిర్మాణాల్లో అవినీతి భాగోతాలు పునాదులతోబాటు పై పైకి లేస్తూనే ఉంటాయి! ఈ కళాశాల ప్రైవేటు పెట్టుబడిదారులది. నిర్మాణం స్వంతదారులది. అయినా భవన నిర్మాణంలో గుత్తేదారు హస్తం తన వాటం చూపించింది. స్వర్ణకారుడు తల్లి మంగళ సూత్రాలలో కూడా తరుగు చూపిస్తాడన్న అర్యోక్తి ఉండనే ఉంది! ఆమె ఆలోచనలకు భంగం కలిగిస్తూ, కాలేజీలో తరగతి గదుల శుభ్రతను పర్యవేక్షించే చిరుద్యోగి జోగిరాజు ప్రవేశించాడు. ఆయన ప్రాంగణంలో ఉన్న మొక్కల పెంపకం పట్లకూడా ఎనలేని శ్రద్ధ వహిస్తాడు. గతంలో ఆయన ఆ కళాశాల ప్రాంతంలోనే ఉన్న ఓ ప్రాథమిక పాఠశాలకి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేశాడు. ప్రస్తుతం అరవైలు దాటిన మనిషి. సులోచనకి ఆయనంటే ఎనలేని గౌరవం.

కళాశాల అభివృద్ధి విషయంలో తనకెన్నో సలహాల్నిచ్చాడు.

"కూర్చోండి. పైకప్పుల్లోంచి వర్షపు నీరు కురుస్తోందన్న సంగతిని సాధ్యమైనంతవరకూ ప్రచారం కాకుండా చూడమని కోదండంగారు అన్యాపదేశంగా చెప్పారు. మీ అధ్వర్యంలో తాత్కాలికంగా తరగతి గదుల ఏర్పాటు చక్కగా జరిగి పోయింది. గుండెబరువు తగ్గింది. ధన్యవాదాలు! వానకూడా తగ్గు మొహం పట్టింది."

"చూడమ్మా! నేనిప్పుడు పనికట్టుకొని వచ్చింది మీ గుండె బరువుని పెంచడానికే! ఎలా చెప్పాలో, ఏం చెప్పాలో తెలియటల్లేదు!"అన్నాడు జోగిరాజు.

"చెప్పండి! నేనీ కళాశాలలో అడుగుపెట్టిన రోజు నుండీ, చేపట్టిన అనేక మార్పులకు ఉపన్యాసకులను మించి మీరు చేదోడు వాదోడుగా ఉన్నారు. నిస్సంకోచంగా చెప్పండి."

"భవనాల పైకప్పుల్లోంచి నీళ్లుకారితే ఏ కొత్తరకం సిమెంట్ తోనో, లేకతారుతోనో పులిమేసి పనికానిచ్చేస్తారు! కానీ విద్యార్థుల మెదళ్లు పగుల్లు తీస్తే ఏం చెయ్యాలి?"

"మళ్ళీ కాపీల వ్యవహారం కొత్తరూపులు కాని సంతరించుకొంటోందా?"

"మీరు తీసుకొన్న చర్యలవల్ల కాపీల భూతం వదిలిందనే అనుకోవాలి. కానీ కొత్తభూతం ప్రాంగణంలో చాపకింద నీరులా అడుగు పెట్టిందన్న సంగతి- విద్యార్థులు వసతిగృహంలో గదుల సర్దుబాటు జరుగుతున్న సమయంలో కొంత లోపాయికారిగా తెలిసింది. రెండు మూడు చిన్న జగడాలు జరిగినా వాళ్ళలో వాళ్ళే సర్దుకుపోయారు!"

"అంతకంటే మనకు కావల్సిందేముంది? బుర్రలు బద్దలుకొట్టుకోకుండా ఉంటే చాలు! లేకపోతే మన తలలు వాచిపోతాయి!"అంది సులోచన నవ్వుతూ.

"కానీ ఆ జగడాలకి మూల కారణం మాదకద్రవ్యాలు సులోచనమ్మా?కింది గదుల్లో ఉన్న యిద్దరి బల్ల సొరుగుల్లోంచి కొన్ని పొట్లాలు మాయమైపోయాయి. దాని విషయమై ఘర్షణ జరిగింది. తర్వాత వాళ్ళలో వాళ్ళే సర్దుకు పోయారు. ఈ సంగతి నాకు ఓ బుద్ధిమంతుడైన విద్యార్థి ద్వారా తెలిసింది. వాళ్ళ ఘర్షణలో తలెత్తిన మరో విషయమేమిటంటే శాంతి అని మూడోసంవత్సరం చదివే విద్యార్థిని నెల తప్పి మూడు నెలలైంది. ప్రణవకుమార్ అనే నాలుగో సంవత్సరం సివిల్ విద్యార్థి దానికి కారకుడు. మాదకద్రవ్యాల మజా చేస్తున్న వారిలో అతనూ ఒకడు. రాజమండ్రిలోని ఓ ఇసుక వ్యాపారి కొడుకు. ఈ మాదక భూతాన్ని తుదముట్టించలేకపోతే కళాశాల పరువు గంగలో కలిసిపోతుంది."

"కళాశాల పరువు పోతుందన్నది ఒక విషయమైతే, అంతకు మించినది పలువురి విద్యార్థుల జీవితాలు నాశనమైపోతాయి. సిమెంటు పూతలతో, తారు పూతలతో కుదిరే తెగులు కాదిది! మహమ్మారి! ఏం చెయ్యాలి?"

"నాలుగో సంవత్సరం పరీక్షలైపోగానే శాంతి విషయమై ఈ ప్రబుద్ధుడి నిర్ణయం ఎటువైపు తిరుగుతుందో చెప్పడం కూడా కష్టం. వివాహానికి దారి తీస్తే పర్వాలేదు కానీ, అతగాడు ఒకసారి అడుగు బయటకి పెట్టే కప్పదాటు వేస్తే, ఈమె ఏ అఘాయిత్యానికైనా తలపెట్టితే, తల్లిదండ్రులదగ్గర్నుంచీ, వార్తా, ప్రసార మాధ్యమాలవరకూ వేలెత్తి చూపేది కళాశాల వైపే! అందునా ఇటీవలి కాలంలో ఆత్మహత్యలకి విద్యాప్రాంగణాలు చాలా అనువైన ప్రాంతాలుగా మారిపోయాయి."

"రెచ్చగొట్టే చలనచిత్రాలతో, అందుబాటులో ఉన్నఅంతర్జాలంలోని నీలి నడకలతో యువత మితిమీరిన వ్యామోహంతో తప్పటడుగులు వేయడం-నిర్భయచట్టం కింద ఉరి శిక్షలు వేసినా బలాత్కారాలు, అత్యాచారాలూ జరుగుతూనే ఉండడం నైతికవిలువల పతనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రేమమైకంలో లేదా భ్రాంతిలో కొన్ని నెలల లేదా సంవత్సరాలపాటు ఇచ్చాపూర్వకంగా స్వేచ్ఛపేరిట శరీరాన్నపగించి, అవతలివాడు మొండిచెయ్యి చూపించిన తర్వాత బలాత్కారం చేసాడంటూ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేసే మనస్తత్వం బలాత్కారం నిర్వచనాన్నే మార్చేస్తోంది. వివాహవ్యవస్థని దారుణమైన దెబ్బ తీస్తోంది. ఇది అమ్మాయిలు గ్రహించవలసిన విషయం. మాదకద్రవ్యాలమత్తుకు బానిసల్ని చేస్తూ, అశ్లీల-

దృశ్యాలలో ఇరికించి ఫోటోలు తీసి బెదిరించడం సామాన్యమైపోయింది. ఇలా ఆలోచిస్తూ, బాధపడ్తూ కూర్చుంటే జరిగేదేమీ లేదు. ముందస్తుగా శాంతి సంగతి ఆలోచించాలి."
సులోచన కంప్యూటర్ లో శాంతి వివరాలు బయటకి లాగింది. ఏలూరు మండల ఆఫీసులో మధ్యస్థాయిలో పనిచేస్తున్న మాధవరావు కూతురు. తల్లి పేరు వసంతమ్మ. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకే వచ్చింది. కెమికల్ లో చేరినప్పట్నుంచీ ఇంతవరకూ జరిగిన అయిదు సెమిస్టర్లలోనూ మంచి మార్కులే వచ్చాయి. మనిషి మధ్యస్థంగా, మామూలుగా ఉంది. అందంగా లేకపోయినా వికార రూపం మట్టుకు కాదు. శాంతి ఇందిరా బ్లాక్ 101 లో ఉంటుంది. ఆమె రూమ్మేట్ నందిని. ఆమె కూడా కెమికలే."
సివిల్ ఇంజనీరింగ్ చదివే ప్రణవకుమార్ జోగిరాజు చెప్పినట్టుగా రాజమండ్రిలోని ఓ యిసుక వ్యాపారి ధనంజయ కొడుకు. తల్లి అనసూయ. ఎంసెట్ ర్యాంక్ ఎనభైవేలకు పైగానే. యాజమాన్యం కోటాలో రెండు లక్షలు కట్టి చేరాడు. ఇది అతని ఆఖరి సెమిస్టర్. మొదటి సంవత్సరంలో ఒకసారి, మూడో సంవత్సరంలో ఒకసారి సెమిస్టర్ పరీక్షల్లో నాలుగు సబ్జెక్టులో తప్పాడు. తిరిగి సప్లిమెంటరీలలో గట్టెక్కాడు. మనిషి చూడ్డానికి బాగానే ఉన్నాడు. డిజైనర్ గెడ్డం. ఎవరో టీవి యాంకర్లా కనబడ్తున్నాడు. ఇద్దరిఫోటోల్నీజోగిరాజుచూశాడు. "ఈ గెడ్డం విద్యార్థి కనిపిస్తోనే ఉంటాడు. చుట్టూ నలుగురైదుగురు స్నేహితులు వెంబడిస్తోనే ఉంటారు. ఈ అమ్మాయిని చూసినట్లే ఉన్నా ఇంతమందిలో ఫలానా అని గుర్తించడం కష్టం. మొన్నటి రోజున జరిగిన వాదులాటలో ఈమెను గర్భవతిగా చేసినట్లు ప్రణవ కుమార్ గొప్పలు చెప్పాడని నా సమాచారం. ముందస్తుగా ఈమె నుంచి మనం నిజం బయిటకు లాగాలి."
" ఆమె రూమ్మేటు నందినిని ప్రశ్నించి లాభం లేదు. అనవసరంగా స్పర్ధలు రేగుతాయి. మీరు ఈ విషయమై ఎవరితోనూ ప్రస్తావించవద్దు. నా అంతటా నేనుగా స్వతంత్రించి ఏ విధమైన ప్రణాళికా రచించలేను. ఇప్పుడే పోయి కోదండం గారితో మాట్లాడతాను. ఆయన దృష్టిలోకి తీసుకువెళ్లి, ఏం చెయ్యాలీ అన్నది ఆలోచిస్తాను."
ఆ సాయంత్రం విద్యార్థిని వసతి గృహాల వార్డెన్ సుశీలా రాఘవన్ ఆఫీసు గదిలో ఇద్దరు లేడి డాక్టర్లు, నలుగురు నర్సులు మొత్తం నూట ఏభై విద్యార్థినులకందరికీ జనరల్ చెకప్ పేరిట రక్తపు పోటు కొలిచి, రక్త, మూత్రాలు సేకరించారు. కళ్లూ, నాలికా పరిశీలించి చూశారు. పరీక్షల ఒత్తిళ్ళకి గురికావొద్దని ఓ నలభై మందికి సలహాలిచ్చారు. కొంతమందికి బహిష్టు సమస్యలున్నట్టు గుర్తించి మాత్రలు రాసిచ్చారు. విద్యార్థినులకెవ్వరికీ అనుమానం కలగలేదు.
మర్నాడు ఉదయం తొమ్మిదింటికల్లా పరీక్షలు గావించిన ఇద్దరు డాక్టర్లలోనూ ఒకామె వచ్చి సులోచనకు రిపోర్టులు అందజేసింది. ఆ సమయానికి కోదండం కూడా సులోచన గదికి వచ్చి డాక్టరుకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. డాక్టరు ఇద్దరితోటీ ఓ అరగంట మాట్లాడి, కోదండం అందించిన 25 వేల చెక్ అందుకొని వెళ్లిపోయింది. శాంతి గర్భవతి అన్న మాట వాస్తవమే! ఓ నలుగురికి సుఖవ్యాధులున్నాయి.
"ఈ ఖర్చు భరించినందుకు ధన్యవాదాలు."
"విద్యార్థినుల ప్రత్యేక సంక్షేమ పథకం కింద ఖర్చు జమ అయిపోతుంది పర్వాలేదు. ఇప్పుడు తరువాయి కార్యక్రమం? ధనంజయ్ కాదంటే?" కోదండం అన్నాడు.
"ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన ఇదొక్కటే సమస్యకాదు. మాదక ద్రవ్యాల సరఫరా ఎలా జరుగుతోంది, ఎంతమంది ఆ మహమ్మారి గుప్పిట్లో చిక్కుకుపోయారో తెలుసుకోవాలి. నెలరోజుల్లో పరీక్షలు తరుముకు వస్తున్నాయి. ఈ లోపుగా మనం ఏ విధమైన చర్యలు తీసుకొన్నా సంక్షోభం తలెత్తడానికి ఆస్కారం ఉంది. అలాగని భయపడిపోవడమూ మంచిది కాదు. చాలామంది విద్యార్థులు విజ్ఞులు. వారి అండ మనకి

ఉంటుంది. ముందస్తుగా మీరు ఓ కారు పంపించి శాంతి తల్లిదండ్రుల్ని ఏదోవంకన పిలిపించండి. ఏలూరు ఇక్కడికి 150 కిలోమీటర్లు. యిప్పుడు పంపిస్తే సాయంత్రానికల్లా వచ్చేస్తారు. వారితో మాట్లాడి ఏం చెయ్యాలో ఆలోచిద్దాం."

సాయంత్రం అయిదు గంటలకల్లా శాంతి తల్లిదండ్రులు ఎకాఎకిని సులోచన గదిలో ఆందోళన పడుతూ ప్రవేశించారు. సులోచన వారిని కూర్చోబెట్టి కోదండానికి ఫోన్ చేసింది. కోదండం మూడునిముషాలలో పరుగు పరుగున వచ్చాడు. శాంతి తల్లిదండ్రులకి అభివాదంచేసి ఓ పక్క కుర్చీలో కూర్చున్నాడు. అప్పుడే తరగతులు సమాప్తి అయ్యే సమయం. జోగిరాజు కాపు కాసి, శాంతి బయటకి రాగానే ప్రిన్సిపాల్ గారు తీసుకు రమ్మన్నారంటూ ఆమెను తీసుకు వచ్చాడు. తల్లిదండ్రుల్ని చూడగానే ఆమె ఒక్కసారి బిత్తరపోయింది. ఆమెను చూడగానే తల్లిదండ్రులు హాయిగా ఊపిరి పీల్చారు. సులోచన శాంతిని కూర్చోమని చెప్పింది. కాస్త బెదురుతోనే తల్లిపక్కన కూర్చుంది.

"'అమ్మాయి ఆరోగ్యం బాగోలేదు, హాస్పిటల్లో చేర్పించాం, వెంటనే బయలుదేరి రండి' అని కబురు పంపిస్తే మీరు పంపిన కారులో బయలుదేరి వచ్చేశాం. అమ్మాయిప్పుడు క్లాస్ రూం నుంచి తిన్నగా వచ్చేసింది. ఎందుకు సార్ కంగారు పెట్టేశారు?" శాంతి తండ్రి మాధవరావు కాస్త నిష్టూరంగానే అడిగాడు.

"మా కబురందగానే తల్లిదండ్రులుగా మీరు పడ్డ ఆవేదన సహజం. సంగతి ఎలా చెప్పాలో తెలియక, కాస్త అబద్ధం ఆడి మిమ్మల్ని రప్పించినందుకు మమ్మల్ని క్షమించాలి. కానీ ఓ విద్యార్థినిగా మీ శాంతిని గురించి మేమూ అంతే ఆవేదనకి గురౌతున్నాం. ఆమె చదువుని గురించి కాదు కాని, ఆమె భవితని గురించి. పరీక్షల ముందు విద్యార్థినుల మానసిక పరిస్థితిని పరీక్షించడం కోసం వైద్యుల చేత కొన్ని ఆరోగ్య పరీక్షల్ని చేయించాం. శాంతి రిపోర్టు ఇది. చదవండి!" అంటూ సులోచన రిపోర్టు అందించింది. మాధవరావు రిపోర్టు చదువుతూనే కోపంగా కుర్చీలోంచి లేచాడు. సులోచన అతనివైపు జాలిగా చూసింది. మాధవరావు తమాయించుకొని తిరిగి కూర్చుని శాంతి వైపు క్రోధంగా చూశాడు.

"ఏం జరిగిందండీ?"వసంతమ్మ ఆందోళనగా అడిగింది.

"అమ్మాయినే అడుగు! మన పరువు గంగలో ముంచేసింది! " అన్నాడు పళ్ళు పటపటా కొరుకుతూ. శాంతి గుట్టు బయటపడిపోయిందని గ్రహించింది. సులోచన వైపు బేలగా చూసింది.

"శాంతీ! నీ తల్లిదండ్రులు నీ నుంచి సమాధానం ఆశిస్తున్నారు. ఏ పరిస్థితులు నిన్నీమార్గంలోకి మళ్ళించాయో చెప్పు. స్త్రీ పురుష బంధాలు సహజమైనా సమాజం కొన్ని నియమాలు ఏర్పాటు చేసింది. వాటికి విరుద్ధంగా నువ్వు ధైర్యంచేసి హద్దులు దాటావు. అదే ధైర్యంతో సమాధానం కూడా చెప్పగలగాలి," అంది సులోచన లాలనగా.

శాంతి సమాధానం క్లుప్తంగా చెప్పింది. "నేను అందంగా ఉండనన్న ఓ న్యూనతభావం నన్ను నిరంతరం బాధించేది. ఓ మానసిక దౌర్బల్యం ఏర్పడింది. పెళ్లిచేసుకొంటానన్న వాగ్దానంతో ప్రణవకుమార్ అనే ఓ ఫైనల్ ఇయర్ విద్యార్థి నా బలహీనతను సొమ్ము చేసుకొన్నాడు. ఆ నమ్మకంతోనే రాబోయే దుష్ఫలితాలను ఆలోచించకుండా అటువైపు మళ్ళాను!".

"ప్రణవకుమార్ యిప్పటికీ ఆ వాగ్దానాన్ని నిలుపుకోడానికి సిద్ధంగా ఉన్నాడా? అతగాడికి మాదకద్రవ్యాల అలవాటుందన్న సంగతి నీకు తెలుసా?"

"తెలియదు. కానీ ఎప్పుడూ ఉత్సాహంగానే కనబడ్తాడు. కారణం మీరన్నదే కావొచ్చు. బహుశా ఆ మత్తులోనే నేను అందంగా కనబడి ఉండొచ్చు. పరీక్షలైపోగానే పెళ్లిచేసుకొంటానని చెప్తూనే ఉన్నాడు. ఆ రోజుకోసం ఎదురు చూడ్డం తప్ప నేను చేయగలిగింది లేదు!"

"అతను కాదంటే!"

"కాలవలకీ, సీలింగ్ ఫ్యాన్లకి కొదవలేదు!"

"అలాకాకుండా నలుగురి ఎదుటా నిలదీసి బుద్ధిచెప్పే ధైర్యం నీకు లేదా?"

"అమ్మా నాన్నల పరువు పోతుంది!"

"నిన్ను నువ్వు అర్పించుకొన్న-రోజే నీ వ్యక్తిగతమైన పరువు పోగొట్టుకొన్నావు. నువ్వు ఆత్మ-హత్యచేసుకొన్నా లోకానికి నిజం తెలుస్తుంది. అప్పుడూ నీ అమ్మా-నాన్నలకి పరువు భంగమే కాకుండా, తీరని వ్యథకూడా!" సులోచన శాంతి తల్లిదండ్రుల్ని ఉద్దేశించి అంది. "మీ అమ్మాయి ఆలోచనలేవిధంగా ఉన్నాయో మీరు గ్రహించే ఉంటారు. తెలిసో, తెలియకో తప్పటడుగు వేసింది. మూడోనెల దాటింది కాబట్టి భ్రూణహత్య న్యాయసమ్మ-తం కాదు. ఒక్క నిముషం ....." సులోచన కంప్యూటర్లో ప్రణవ-కుమార్ వివరాలు తెరమీదకు తీసుకు వచ్చి చదివింది. "ప్ర-ణవకుమార్ రాజమండ్రిలోని ఓ యిసుక వ్యాపారి ధనంజయ కొడుకు. తల్లి అనసూయ. ఎంసెట్ ర్యాంక్ ఎనభైవేలకు పైగానే. యాజమాన్యం కోటాలో రెండు లక్షలు కట్టి చేరాడు." ఒక్క క్షణం ఆగి మళ్ళీ అంది. "ఓ వి-ద్యార్థిని బ్రతుకు ఇలా దుర్గతి పట్టడం ఎవరికీ అభిలషణీయం-కాదు. తల్లిదండ్రులుగా మీరు ధైర్యంగా ముందడుగు వేస్తే కాని సమస్యకి పరిష్కారం లభించదు. ధనంజయ్ దంపతుల్ని మిమ్మ-ల్ని పిలిచినట్లుగానే పిలుస్తాం. మాట్లాడి చూద్దాం. సామాజికవ-ర్గాల గురించి, అంతస్థుల భేదాల గురించి ఆలోచించ వలసిన సమయం కాదు. ఏమంటారు?"

"మనకెందుకులే అని చూస్తూ ఊరుకోకుండా మీరు తీసుకున్న శ్రద్ధకి ఎలా కృతజ్ఞతలు తెలు-పుకోవాలో తెలియటల్లేదు. పి-లిపించండి. పర్యవసానం ఎలా ఉన్నా మా పిల్ల పట్ల ఉన్న పేగు బంధాన్ని తెంచుకోము. శాంతి మా అనాదరణకి నోచుకోదు." అన్నాడు మాధవరావు. వసం-తమ్మ మనసు కుదుటబడింది. సులోచన ఆ దంపతుల-కి కళాశాల అతిథి గృహంలో వసతి కల్పించింది. కోదండం, సులోచన ఆ రాత్రికి రాత్రి మండల పోలీసుస్టేషన్ సబ్ ఇనస్పెక్టర్ ఆనంద్ కి సంగతి తె-లియజేశారు. ఆనంద్ వెంటనే వచ్చి, జోగిరాజు సహాయంతో తీగలు లాగి రాత్రి ఒంటిగంట-కల్లా పదిమంది మాదకవీరుల్ని బుట్టలో పెట్టేశాడు. కోదండం వారి తల్లిదండ్రులకు 'స్కూటర్ ప్రమాదంలో కాలి ఎముక విరిగి మీ వాడు హాస్పిటల్లో పడున్నాడ-ని, ప్రాణహాని లేదనీ, కానీ అత్య-వసరంగా ఆ మర్నాటి కల్లా సతీ సమేతంగా రమ్మని" ఫోన్ చేశాడు. ప్రణవకుమార్ తల్లిదండ్రులు రాజమండ్రి నుంచి ఉదయమే బయలు దేరి ఎనిమిదింటిక-ల్లా కళాశాల ప్రాంగణం చేరు-కొన్నారు. వాళ్ళు బయలు దేరిన సంగతి తెలుసుకొని, ఉజ్జా-యింపుగా వచ్చే సమయాని-కి కోదండం మండల పోలీసు అధికారితో సహా వచ్చి సులోచన గదిలో ఎదురుచూస్తూ కూర్చు-న్నాడు. వాళ్ళు గదిలోకి రాగానే కోదండం పలకరించి కుర్చీల్లో కూర్చోబెట్టాడు. కాఫీలు పంపిం-చమని క్యాంటీన్ కి ఫోన్ చేశాడు.

"కాఫీలు తాగే పరిస్థితి-లో లేము! ఏ ఆస్పత్రిలో చే-ర్పించారో చెబ్తే వెళ్ళి చూస్తాం. పరీక్షలముందు ఈ బెడద ఏమిటో?" అన్నాడు ధనంజయ్.

"కాలూ, చెయ్యీ విరగలేదు. బు-ద్ధిమట్టుకు విరిగింది. దానికోసం వైద్యం జరగాలి. ఏ ఆస్పత్రిలో చేర్పించుకొంటారో మీ యిష్టం!" అన్నాడు సబ్ ఇనస్పెక్టర్ ఆనంద్!

"మీరనే మాటలు నాకర్థం కా-వటల్లేదు! మావాడు ఎవర్నై-నా గుద్దేసి గాయపర్చాడా?" ధనంజయ్ ఆదుర్దాగా అడిగాడు. యిద్దరు కానిస్టేబుల్స్ పదిమంది విద్యార్థుల్నితీసుకువచ్చి గదిలో ఓ గోడవారగా నిలబెట్టా-రు. అందులో ప్రణవకుమార్ మధ్యగా నిలబడి తల్లి దండ్రుల్ని చూస్తూనే తల దించుకొన్నాడు. ప్రణవకుమార్ తల్లి అనసూయ కుర్చీలోంచి లేచి వెళ్లబోయి, ధనంజయ్ చెయ్యి పట్టుకో-ని లాగడంతో తిరిగి కుర్చీలో కూర్చుండి పోయింది. కొంగుతో కళ్ళు తుడుచుకోనారంభించింది. అంతలో మరో నలుగురు దంపతుల జంటలు వచ్చి కూర్చున్నారు. గోడవార ని-ల్చున్నకుర్రవాళ్లను చూస్తూనే వాళ్ళ మొహాలు కళావిహీన-మైయ్యాయి. క్యాంటిన్ బాయ్ వచ్చి అందరికీ పేపరు గ్లాసు-ల్లో కాఫీ అందించి పోయాడు.

"మిమ్మల్నందర్నీ ఏదో కుంటి సాకు మీద రప్పించడానికి మాకు చాలా బలమైన కారణం ఉంది.

ఆ పది మందీ మాదకద్రవ్యాలతో పట్టుబడ్డారు.పక్క పట్నంలో ఉన్న ఓ టీ దుకాణం వాడు పంపిణీదారుడిగా పట్టు బడ్డంతో, ఆ విద్యార్థులందరూ కేవలం ఉపయోగదారులే కావడం మూలాన, గుడ్డికన్నా మెల్ల నయం అన్నట్టుగా బతికి పోయారు. అందరు తల్లి దండ్రుల్నీ పిలిపించాం. మీరు కొంతమంది రాత్రికి రాత్రి ప్రయాణం చేసి వచ్చారు. అందుకు ధన్యవాదాలు. మరికొంతమంది దారిలో ఉన్నారు. ఎవరికి వారు జామీను మీద వారి వారి పిల్లల్ని విడిపించుకోవచ్చు. వాళ్ళనందర్నీ క్రమశిక్షణారాహిత్యం కారణంగా చూపించి కళాశాల నుంచి బర్తరఫ్ చేసే అధికారమున్నా, వారి విద్యార్థి దశని నాశనం చెయ్యడం మా అభిమతం కాదు. అలాగని ఈ విషయం మీద ముసుగు కప్పి విషవృక్షాన్ని పెంచి పోషించడమూ మా అభిమతం కాదు. అది మీకూ శ్రేయస్కరం కాదు. ఒక్క రాత్రిలో ఈ వ్యసనాన్ని మాన్పించడమూ సాధ్యం కాదు. బెంగళూరునుంచి ఇద్దరు నిపుణులు రేపు సాయంత్రానికి వచ్చి కౌన్సిలింగ్ మొదలు పెడ్తారు. వాళ్ళు నెలరోజులపాటు అధ్యయనం చేస్తూ వైద్యం చేస్తారు. మీకు సాధ్యమైతే నెలరోజులూ దగ్గరుండి చదివించుకోండి. కావాల్సినవారికి ఏదో విధంగా ప్రాంగణంలో వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తాను. ఏమంటారు? అంగీకరించినవారు చేతులెత్తండి. అంగీకరించనివాళ్లు మీ పిల్లల్ని యింటికి తీసుకుపొండి." అందరూ చేతులెత్తారు.

"అయితే మీవల్ల నాకు కావల్సిన సహాయం మరొకటి ఉంది. అసలు కాలేజీ సమావేశ మందిరంలో ఈ విషయం విద్యార్థులముందుకు తీసుకువద్దామని అనుకొన్నాను. కానీ తల్లిదండ్రులుగా మీ నిర్ణయం ఏమిటో తెలుసుకోవాలని ఉంది. శాంతి అనే ఓ మూడోసంవత్సరం అమ్మాయిని ప్రణవకుమార్ అనే అతను పెళ్లిచేసుకొంటానన్న వాగ్దానం చేసి ఆమెను గర్భవతి చేశాడు. అతను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొంటాడన్న ఆశతోనే ఆమె ఉంది. ఆ వాగ్దానం అవకాసం కోసమే చేశాడంటే, అతన్ని నమ్మడమే ఆమె చేసిన తప్పు. ఆ తల్లిదండ్రుల్ని, వారి అమ్మాయినీ చూద్దురు గాని."

"వివాహం అన్ని విధాలా శ్రేయస్కరం" అన్నారు ఇద్దరు ముగ్గురు. అలా అన్నవారిలో ధనంజయ్ లేడు. శాంతి, తల్లిదండ్రులు గదిలో ప్రవేశించారు. ధనంజయ్, అనసూయ వారిని చూశారు. అనసూయ లేచి కుర్చీని పక్కకు జరిపి, కొడుకు దగ్గరకు వెళ్ళి సాచి లెంపకాయ కొట్టింది.

"అప్రాచ్యుడా! అక్కడ మా అన్న కూతురితో సంబంధం కుదుర్చుకొని, తాంబూలాలుకూడా పుచ్చేసుకొన్న తర్వాత ఇక్కడ నువ్వు చేసిన ఘనకార్యమా యిది?"

"తను అబద్ధమాడుతోంది. తనెవరో కూడా నాకు తెలియదు!" ప్రణవకుమార్ వంచిన తల ఎత్తకుండా అన్నాడు.

"అవొచ్చు! కాదనలేము ప్రణవకుమార్జీ! నీకూ, ఆమె కడుపులో ఉన్న శిశువుకూ జన్యుపరీక్షలు చేసి ఎవరు అబద్ధమాడుతున్నారో తెలుసుకొనే వరకూ మా నిర్బంధంలో ఉందువు గాని!" అన్నాడు ఆనంద్.

"అంతదూరం అవసరం లేదు సార్! ఆ దరిద్రుడి ఎడమ పిర్రమీద మినపగింజల పరిమాణంలో రెండు నల్లటి పుట్టుమచ్చలు పక్కపక్కనే ఉంటాయి. యిప్పుడే చూడండి." శాంతి గొంతెత్తి అరిచింది.

ఆనంద్ లేచి వెళ్ళి ప్రణవ కుమార్ ని లాగు దించమన్నాడు. ఆనంద్ చూపులకి భయపడిపోయి ప్రణవకుమార్ బెల్ట్ తీస్తుండగా "ఆ అవసరం లేదు! ఆ అమ్మాయి చెప్పిన మాట నిజమే! మా అన్నకి ఏదో సమాధానం చెప్పి సంబంధం వదులుకుంటాం. శాంతిని మా యింటి కోడలుగా చేసుకొంటాం!" అంది అనసూయ భయం భయంగా.

"మీ అందరి ఎదుటా 'వివాహం చేసుకొంటాను,' అన్న ఒక్క మాట అంటే రాజీ పడిపోయేదాన్నేమో? అతనన్న మాట విన్నతర్వాత ఇప్పుడు నేను సిద్ధంగా లేను. ఒకసారి చేసిన తప్పు రెండోసారి చెయ్య దల్చుకోలేదు! నా దౌర్భాగ్యమేమిటంటే మీ సుపుత్రుడి జీవం నాలో పెరుగుతూ ఉండడమే! ఇప్పుడే

నలిపేద్దామంటే చట్టం ఒప్పుకోదు. ఆ జీవి భూమ్మీద పడ్డ తర్వాత ఏం జరిగేదీ తర్వాత ఆలోచిస్తాను. డిగ్రీ అందుకొనే వరకూ ఎవరేమనుకొన్నా చదువు కొనసాగిస్తాను. అమ్మా పదండి పోదాం!" అంది శాంతి నిబ్బరంగా. వాళ్ళు ముగ్గురూ ఆ గదిలోంచి నిష్క్రమించారు. కోదండం అప్పటికప్పుడు ప్రణవకుమార్ ని బర్తరఫ్ చేస్తూ ఆర్డరు టైప్ చేయించి, తండ్రీ కొడుకుల సంతకాలు తీసుకొని అందజేశాడు. ఆనంద్ ఓ పోలీసు వాన్లో అయిదుగురు దంపతుల్నీ, వారి సుపుత్రులతో మేజిస్ట్రేట్ వద్దకు పంపాడు. మిగిలిన అయిదుగురు విద్యార్థుల్నీ వాళ్ళ తల్లిదండ్రులు వచ్చేవరకూ మండల పోలీసు స్టేషన్ కి తరలించాడు. తర్వాత సులోచన సుఖ రోగాలు అంటించుకొన్న నలుగురు విద్యార్థినుల విషయం చేబట్టింది. ఇద్దరు ఉపన్యాసకులకి కోదండం స్వస్తి పలికేశాడు. ఆ నలుగురమ్మాయిలకీ వైద్య సదుపాయం చేకూర్చడం జరిగింది. వారి విషయం గోప్యంగా ఉంచబడినా, మాదకవీరుల విషయం మట్టుకు కళాశాల అంతటా తెలిసి పోయింది. పత్రికలకీ ఎక్కేసింది. స్వతంత్రించి తనంతట తానుగా యాజమాన్యం తరపున కోదండం చేబట్టిన చర్యల్ని పత్రికలు, ప్రసార వాహినూలూ మెచ్చుకొన్నాయి. "అసలు కార్యకర్త మీరు! కీర్తి నాది!" అన్నాడు కోదండం నవ్వుతూ. "కారణాలనేకం. నిర్మాణ లోపాలు- వర్షాలు-జోగిరాజు గారు- ఏదో కార్యాచరణ నేను సూచిస్తే నిర్ణయం మీరు సాహసించి తీసుకొన్నారు-కీర్తీ మీదే, బెంగుళూరు డాక్టర్ల ఖర్చూ మీదే! సత్ఫలితం మట్టుకు మన కళాశాలది!" అంది సులోచన మరింత బిగ్గరగా నవ్వుతూ.

***

# పెళ్లి అవసరమా ?

ఇప్పటి జనరేషన్ అంతా వేసే ప్రశ్న బాధ్యతలు అంటే ఏమిటో తెలియకుండా, పిల్లలు అడిగిందల్లా ఇచ్చి , స్తోమతతో సంబంధం లేకుండా, పిల్లలను పెంచితే అలాగే కదా అంటారు! తల్లి దండ్రులు, భారాలూ, బాధ్యతలు తమ నెత్తి మీదే వేసుకుంటూ మనం ఎలాగు అనుభవించలేదు ... వాళ్ళ నైన సుఖంగా బతకనిద్దాము అనుకుని



పెంచితే, పిల్లలు అలాగే కదా అంటారు!. ఇక్కడ తప్పెవరిది? పిల్లలదా? పిల్లలను జాగ్రత్తగా సంస్కారంగా పెంచడం అనేది ఒక ఆర్ట్. ఎంతో అందంగా, ఆనందంగా పెంచాలి. అలాంటిది తల్లి దండ్రులే బాధ్యతా రహితంగా పెంచుతూ, అటువంటి పిల్లలను సమాజంలో వదులుతున్నారు .

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ప్రతీ జీవుడు తాను చేసు కున్న పాప పుణ్యాల ఫలితం గా 84 లక్షల జీవరాశులలో ఏదో ఒక జన్మ ఎత్తి తీరాలి అని పురాణాలు తెలియజేస్తున్నాయి .పాప పుణ్యాలు రెండింటి కీ చావు పుట్టుకలు తప్పవు. పాప పుణ్యాలు రెండూ నశిస్తేనే మోక్షం . మోక్షం అంటే ఆత్మ కు చావు పుట్టుకలు లేకుండా పరమాత్మ శ్రీ మన్నా రావణుని చెంతకు చేరడం. దేవతలు జీవుడు ధరించే శరీరానికి మాత్రమే వరాలు ఇవ్వడం వల్ల ఆశరీరం నశించడం తో పాటు గా వారు ఇచ్చిన వరాలు నశిస్తాయి.శ్రీమన్నారాయణుని కోరుకుంటే జీవునికి చావు పుట్టుకలు లేని మోక్షాన్ని ఇస్తాడని ధర్మశాస్త్రములు తెలియ జేస్తున్నాయి. .

మనం శ్రీ మన్నారాయణుని ఏరూపంలో ఆరాధించినా కోరుకుంటే మోక్షం లభిస్తుందని. వివిధ ఆధ్యాత్మిక గ్రంథాలు తెలియజేస్తున్నాయి అందు కలియుగం లో వేంకటేశ్వర స్వామి తో సమానమైన పరమాత్మ మరొకరు లేరు.. భవిష్యత్ లో ఉండరు

(శ్రీ వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతి) "అని శాస్త్ర గ్రంధాలు తెలియజేస్తున్నాయి .స్వామి అవతా-రాలలో

"కృతేత్ నరశింహో భూత్" కృతయుగంలో ధర్మం నాలుగు పాదాల నడిచేది.గాన ఆ సమయంలో స్వామి నరసింహస్వామి గా అవతరించారట."త్రేతాయాం రఘునందనః" త్రేతాయుగ ములో ధర్మం ఒక పదం తగ్గింది.ఆకారణంగా అధర్మం తొలగించుటకు ధర్మసంస్థాపన కొరకు స్వామి శ్రీ రామచంద్రుని గా అవతరించారు."ద్వాపరే వాసుదేవశ్చ"ద్వాపరయుగంలో డధర్మం రెండు పాదాలు తగ్గింది. రాక్షసుల బాధల నుండి సాధుసజ్జనుల రక్షణ ధర్మ సంస్థాపన కై స్వామి శ్రీకృష్ణ పరమాత్మగా అవతరిం-చారు."కలౌ వేంకట నాయక" కలియుగం లో అధర్మం మూడు పాదాలకు పెరిగిన కారణంగా స్వామి అసలు భూమి పైన అవతరించ రాదని భావిం చారు.అయితే బృగు మహర్షి కలిలో ఎవరిని ఆరాధిం-చాలో గుర్తించి మనకు తెలియజేయాలని త్రిమూర్తులైన బ్రహ్మ ,శివులను పరీక్షించి శపించి అక్కడి నుండి పాలకడలి చేరి శ్రీ మన్నా రావణుని దర్శించగా లక్ష్మీదేవి స్వామి పాదాలు సేవిస్తూ ఉంటే స్వామి ఆదమరచి నిద్రిస్తున్న ట్లుగా బృగు మహర్షి భావించి కోపంతో స్వామి వక్షస్థలం పై ఒక్క తన్ను తన్నాడు.అయినా స్వామి కోపించి శిక్షించ కుండా బృగు మహర్షి ని గౌరవించి ఆదరించగా బృగు మహర్షి కలియుగం లో శ్రీ మన్నారాయణుని ఆరాధించుట వల్ల మంచి ఫలితం పొందవచ్చు అని తీర్మానించా-రు.కాని స్వామి చేసిన పనికి లక్ష్మీదేవి కోపించి స్వామిని విడిచి కొల్హాపూర్ (కరవీర పురం) వెళ్ళి పోయింది.స్వామి చివరకు తిరుమల తిరుపతి కొండగా పిలిచే "వరాహ నరసింహ స్వామి" కొండ చేరి కొన్ని షరతులతో కూడిన వరాహ నరసింహ స్వామి అనుమతు లతో ఆకొండపైన స్వామే ప్రత్య క్షంగా శ్రీ వేంకటేశ్వరుడుగా మకాం పెట్టడం జరిగింది.ఈవిషయం అందరికీ తెలిసిన విషయం గాన పెద్దగా వివరించ లేదు.

తెలియని విషయాలు చాలా ఉన్నాయి వాటిని తెలుసు కునే ప్రయత్నం చేద్దాం.

వేంకటాచల మహత్యాన్ని భవిష్యత్ పురాణం, బ్రహ్మ పురాణం,స్కాంద పురాణం,వరాహ,వామన పురా-ణములు గరుఢ, మార్కండేయ పురాణములు,హరివంశములలో వివరించ బడి ఉంది.భగవంతుని అనుగ్రహం తో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..................

ముంబై వేంకటాచార్యులు ,యం,ఎ.,యం,ఇడి.,

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు --3వ భాగం

ఒకనాడు శ్రీమన్నారాయణుడు పాలకడలి లో పవళించి యుండగా మనం అంతా ఆయన గర్భంలోనే ఉంటాము. మనమే కాదు ఈవిశ్వంలో ఉండే సమస్త జీవులే కాదు ప్రకృతి అంతా ఆయన గర్భం లోనే ఉంటుంది . రక్షణ శాఖ ఆయనదే గాన ఆదిశేషుని పై స్వామి కళ్ళు మూసుకొని అందరికీ నిద్రపోతున్న విధంగా కనిపించినా తాను తన గర్భంలో నున్న విశ్వంలో మన రక్షణ భాధ్యతలు చూసుకుంటూ ఉంటారు.ఆ సమయంలో వాయుదేవుడు అక్కడకు వచ్చి ఆదిశేషుని తో స్వామిని కలవాలని అవకాశం కల్పించమని కోరగా ఈసమయం లో వారిని కలిసేఅవకాశం లేదు తరువాత రమ్మనమని చెప్పారు.నేను ఇప్పుడే కలవాలని వాయుదేవుడు అన్నాడు.దాంతో ఇద్దరికీ మాటా మాటా పెరిగింది. ఇద్దరూ గర్వంతో ఎవరి గొప్పతనం వారు చెప్పుకోవడం ప్రారంభించారు ఆసమయంలో శ్రీ మన్నారాయణుడు ప్రత్యక్ష మై మీ ఇద్దరి లో ఎవరు గొప్ప వారో నాకూ తెలుసు కోవాలని ఉంది అంటూ అక్కడి కి దగ్గరలో ఉండే ఒక పెద్ద కొండ ఆదిశేషుని కి చూపి నీవు ఆ కొండను చుట్టుకు ని ఉండు. వాయుదేవుడు ఆ కొండను ఎగర గొట్టాలి.అనగానే ఆదిశేషుడు కొండను గట్టిగా చుట్టి పట్టుకుని పట్టు బిగించాడు.దాంతో వాయుదేవుడు తన ప్రభావం చూపినా కొండ కదల్చ లేకపోయాడు.అయితే రెండవ సారి ఆదిశేషుడు ఆద మరుపుగా ఉన్న సమయం లో వాయుదేవుడు తన ప్రభావం చూపుగా కొన్ని యోజనాల దూరంలో ఆ కొండ పడింది . స్వామి ఆదిశేషుని తో నీవు ఓడి పోయానని భావించకు నామాయ కారణంగా ఇలా జరిగింది. నీవు ఈకొండలో ప్రవేశిస్తే శేషాద్రి అని ఈ కొండను పిలుస్తారు . నేను ఈ కొండపైకి నేనే స్వయంగా వచ్చి వేంకటేశ్వరునిగా అవతరిస్తా అన్నారు.అలాగే .అవతరించారు.ఈ తిరుమల తిరుపతి కొండకే స్వామి మట ఇచ్చారు గాన శేషాద్రి అని కూడా పిలుస్తారు. స్వామి స్వయంగా వచ్చి ఈకొండ పైన చేరడానికి పురాణాలు ప్రకారంగా మరొక ఐతిహ్యం కూడ ఉంది.

.నారాయణుడు అనే ఒక ఋషి ఈభూమి పై నాల్గు దిక్కులా అనేక చోట్ల శ్రీ మన్నారాయణుని గూర్చి తపస్సు చేసినాడు. అయినా స్వామి దర్శనం లభించ లేదు.దాంతోపెద్దల సలహా తీసుకుని ముందుగా బ్రహ్మ గురించి తపస్సు చేసినారు . బ్రహ్మ ప్రత్యక్షమై నీకేమి కావాలో కోరుకోమన్నారు. దానికి ఆ ఋషి శ్రీ మన్నారాయణుని దర్శించాలని ఉంది.నాకోరిక నెరవేరే మార్గం తెలియజేయమని ప్రార్థించాడు . బ్రహ్మ తిరుమల తిరుపతి కొండ కు ఉత్తర భాగమున స్వామి పుష్కరిణీ తీరమున తపస్సు చేసిన చో స్వామి దర్శనం లభిస్తుంది. అని చెప్పి మాయ మైనాడు. నారాయణుడు స్వామి పుష్కరిణీ తీరమునకు చేరి సమస్త ఇంద్రియాలను స్వామి పై నిలిపి తపస్సు ప్రారంభించగా ఆపరిసరాల వృక్షాలు పూలు పండ్లు కాలంతో నిమిత్తం లేకుండా ఫలిస్తున్నాయి .దేవతలు అనేక రూపాలలో ఆ కొండ పై సంచరిస్తూ ఉండటం దర్శించాడు. అటువంటి కొండ పై నారాయణుడు తపస్సు చేసి స్వామిని మెప్పించగా ఆయన ప్రత్యక్ష మై . నీ కు ఏం కావాలో కోరుకో ఏది కోరుకున్న తీరుస్తా. నీవు నా దర్శనం కోసం చాలా కష్టాలు పడ్డావు . నాకు చాలా సంతోషం కలిగింది . కోరుకో ఇస్తాను అని స్వామి అన్నారు . దాంతో స్వామి కనిపించి నందులకు. ఆఋషి ఆనందం తో కంట తడి పెట్టుకుంటూ నీ దర్శనం కోసం నేను పడిన కష్టాలు ఇతరులు పడలేరు గాన నీవు ఈ కొండ పైన నీ పరివారం తో కలిసి ప్రత్యక్షం గా ఉండి నీ భక్తుల కోర్కెలను నెరవేర్చాలని ప్రార్థించాడు .స్వామి. ఆనందంతో నువ్వు స్వార్థంతో. నీకోసం ఏ కోరికా కోరలేదు గాన ఈ కొండను "నారాయణాద్రి "అని కూడా నీపేరు తో పిలుస్తారు అని అన్నారు . నారాయణుని (ఋషి) కి ఇచ్చిన మాట ప్రకారం స్వామి స్వయంగా తన పరివారంతో సహా వైకుంఠం నుండి తిరుమల తిరుపతి కొండ పై కి శ్రీ వేంకటేశ్వర స్వామి గా ఈనాటికీ నివశిస్తూ నే ఉ న్నా రు .

(ఇంకా ఉంది )

# తెలుగు సాహిత్య చరిత్ర

## నన్నయకు పూర్వం తెలుగు భాష స్థితి

తుమ్మూరి రాంమోహనరావు



దీన్ని ప్రాఙ్నన్నయ యుగం అంటారు. తెలుగు సాహిత్య చరిత్ర అధ్యయనానికి సులువైనమార్గంగా ఈ కోరింది విధంగా యుగవిభజన చేసారు మన పండితపరిశోధకులు

తెలుగు సాహిత్యం యుగ విభజన

నన్నయకు ముందు (ప్రాఙ్నన్నయ యుగం) సా.శ. 1000 వరకు
నన్నయ యుగం సా.శ. 1000 నుండి 1100 వరకు
శివకవియుగం సా.శ. 1100 నుండి-1225 వరకు
తిక్కనయుగం సా.శ. 1225 నుండి- 1320 వరకు
ఎఱ్ఱనయుగం. సా.శ. 1320 నుండి– 1400 వరకు
శ్రీనాథయుగం సా.శ. 1400 నుండి- 1500 వరకు
రాయలయుగం సా.శ. 1500 నుండి- 1600 వరకు
దాక్షిణాత్యయుగం సా.శ. 1600 నుండి- 1775 వరకు
క్షీణయుగం. సా.శ.1775 నుండి-1875 వరకు
ఆధునిక యుగం. సా.శ.1875 నుండి-2000 వరకు

నన్నయయుగం

నన్నయ లేదా నన్నయభట్టు రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. చాళుక్యవంశీయుడైన రాజరాజనరేంద్రుడు పదకొండవ శతాబ్దంలో వేంగీ దేశాన్ని పాలించిన ప్రభువు. రాజమహేంద్రవరం ఆయన రాజధాని.ఈ ప్రభువు కోరిక మేరకు నన్నయ సంస్కృతంలో వ్యాసుడు రాసిన మహా భారతాన్ని తెలుగులో, ఆది, సభాపర్వం మరియు అరణ్యపర్వంలో కొంతవరకు రాసాడు. అప్పటికి ఆయన జీవితకాలం ముగిసియుండవచ్చు.అలా రెండున్నరా పర్వాలు రాసిన నన్నయ తెలుగు సాహిత్యంలో ఆదికవిగా పిలువబడుతున్నాడు.నన్నయకు వాగనుశాసనుడనే బిరుదు కలదు. నన్నయ భారతాన్ని ఈ కారింది సంస్కృత శ్లోకంతో మొదలు పెడతాడు

శార్దూలము

శ్రీవాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాం గేషు యే లోకానాం స్థితి మావహన్త్యవిహతాం స్త్రీ పుంస యోగోద్భవాం తే వేదత్రయ మూర్తయ స్త్రిపురుషాస్సంపూజితావ స్సురైః భూయాసుః పురుషోత్తమాంబుజ భవశ్రీ కంధరాః శ్రేయసే

తరువాత కృతిభర్త రాజరాజనరేంద్రునిగురించిన పద్యం

ఉత్పలమాల

రాజకులైకభూషణుడు, రాజమనోహరు, డన్యరాజతేజోజయశాలిశౌర్యుడు, విశుద్ధయశశ్శరదిందు చంద్రికారాజితసర్వలోకు, డపరాజిత భూరి భుజా కృపాణ ధారా జల శాంత శాత్రవ పరాగుడు రాజమహేంద్రుడున్నతిన్

నన్నయశైలికి మచ్చుతునక ఈ క్రింది పద్యం .

చంపకమాల

బహువన పాదపాబ్ధి కులపర్వత పూర్ణ సరస్సరస్వతీ సహిత మహామహీభర మజస్ర సహస్ర ఫణాళి దాల్చి దుస్సహతర మూర్తికిన్ జలధిశాయికి బాయక శయ్యయైన య య్యహిపతి దుష్కృతాంతకు డనంతుడు మాకు బ్ర స న్ను డ య్యె డు న్

నన్నయ పద్యాలు శబ్దరమ్యతను కలిగి ఉంటాయి .ఆయన రాసిన చివరి పద్యం

ఉత్పలమాల


శారదరాత్రు లుజ్జ్వలలసత్తర తారకహారపంక్తులం జారుతరంబు లయ్యె వికసన్నవకైరవగంధ బంధురోదారసమీర సౌరభము దాల్చి సుధాంశు వికీర్యమాణ కర్పూర పరాగ పాండురుచిపూరములం బరిపూరితంబులై.

శకుంతల దుష్యంతునితో అన్నమాట

నుతజలపూరితంబులగు నూతులు నూరిటికంటె సూనృతవ్రత యొక బావిమేలు మరి బావులు నూరిటికంటె నొక్క సత్క్రతువది మేలు తత్క్రతుశతంబుకంటె సుతుండు మేలు తత్సుతు శతకంబుకంటె నొక సూనృతవాక్యముమేలు చూడగన్

ఆంధ్రశబ్ద చింతామణి తెలుగు వ్యాకరణానికి సంబంధించిన సంస్కృత గ్రంథం.దీనిని నన్నయ రచించాడు. తెలుగుకు సంబంధించిన తొలి వ్యాకరణ గ్రంథం కూడా ఇదే

(ఇంకా వుంది)



## ఆధారాలు - అడ్డం

1) జనవరి ఒకటో తారీకున చెప్పుకునేవి
10) నవంబరు 23 ఎవరి పుట్టిన రోజు ?
13) పోయినవాళ్ళకి ఇవి చెల్లిపోయాయంటారు
14) కుండలు మన్నేనట, ఇది కొయ్యేనట
15) కాపు
16) కర్రలలో ఉండే పురుగు, అట్నుంచి
18) కంఠ స్వరము
19) అవమానము
22) తిరస్కారము
24) కృష్ణుని భక్తురాలు
25) ఎంగిలి పడు
27) చిన్న పూరిపాక
29) ఉగ్ర ...., పాము చావదు , అట్నుంచి
33) ......., మూగకళ్ళ ఊసులో, ఎనక జనమ
38) కృష్ణ, గోదావరి, ఇవన్నీ, అట్నుంచి
39) కాళ్లకూరి నారాయణరావుగారి గొప్ప నాటిక
40) ఆవు చేనులో మేస్తే, దూడ ... మేస్తుందా ?
42) పండక, అక్షరాలు అటూఇటూ
44) సెహబాస్
45) కందిపప్పు వీటిని విసిరితే వస్తుంది
47) సముద్రుడు, అట్నుంచి
49) ఉపాయము
52) తవుడు లాంటిదే
54) యంత్రం
55) అన్నింటికన్న ఎక్కువ అయిన
57) రాష్ట్రానికి అత్యున్నత అధికారి
58) కిళ్ళీలు వీటితో కడతారు, అట్నుంచి
61) ధైర్యం
62) తెలివి
63) రాత్రిళ్ళు చౌకీదార్లు ఇది తిరుగుతుంటారు
65) ఆగమనము
66) పెన్సిల్ తోపాటు ఇదీ కావాలిగా !
68) చెరిపివేత, అక్షరాలు అటూఇటూ
70) కొలవాలంటే ఇది కావాలి, అక్షరాలు అటూఇటూ
71) కృష్ణుని భార్య
72) అవమానం, అట్నుంచి
73) ఇవి తీస్తే మంచి వ్యాయమమట !
74) భయం
76) వయొలిన్
77) సొగసరి కోడలికి .... అత్త !
78) ముళ్ళుండే పండు, అట్నుంచి
80) శ్రీవేంకటేశ్వరుడు కోరికలు తీర్చే ..... అట
82) ఎప్పటినుంచో వున్న కోరిక
83) అర్ధమగు
84) పూజలో ఈ పాత్ర వాడతారు
87) చిన్న కృష్ణా నిన్ను నే .....
90) దెబ్బ
91) ఎండలో కాదు, అట్నుంచి
92) భరతవర్షం ఏ ద్వీపంలో వుంది ?
94) ఇది గ్రుచ్చినట్టు చెపితే, వివరంగా చెప్పినట్టు
96) వీటికోసం పోరాడకపోతే ఇవి లభించవట!
97) స్వీట్లు చేయటానికి పంచదార .. కావాలి
98) ఢిల్లీ, జైపూర్ లలో ఉన్న నక్షత్రశాల
99) మంచు కడిగిన ... లా ఉందంటారు
100) వీళ్ళు ద్రౌపదీదేవి భర్తలు

# ఆధారాలు – నిలువు

1) పదహారేళ్ళ కుర్రాళ్ళకి వచ్చేవి
2) వివాదము, అక్షరాలు అటూఇటూ
3) ద్రౌపది రంగు
4) ప్లీడరీ
5) ఆవుదూడ, అట్నుంచి
6) కనికట్టు, అక్షరాలు అటూఇటూ
7) బరువు
8) కోరిక
9) అశాశ్వతము
10) సరాసరి
11) రథాన్ని నడిపేవాడు
12) మొదటి వయోవస్థ
17) సింహాసనము, అట్నుంచి
20) ఎల్ల
21) యముడు వేసేది
23) తాడు
26) తాకట్టు
28) తండ్రి
30) తండ్రి …. , తల్లి పీచు పీచు, పిల్లలు
31) జాకెట్టు
32) నవరత్నాలను పోషించిన రాజు
34) భవనం
35) కోప్పడు
36) కొందరికి ఇది వస్తే ఊగిపోతుంటారు
37) తప్పులు
41) వేదము
43) చెట్టు కన్నా ఇదే ముందంటారా ?
44) అల్లరి పిల్లాడు
46) … .. నన్నే దోర బ్రోచురా, ఎంతో
48) దేశంలో అత్యున్నతమైన బిరుదు, అట్నుంచి
49) వెత
50) దుర్లభము
51) చిన్నపిల్లలకి అమ్మ తినిపించేవి
52) వీసా కావాలంటే మొక్కుకునే బాలాజీ నివాసం
53) రెండు గుడ్డలను దారంతో కలుపు, అట్నుంచి
55) ఒక సువాసన గల చెక్క
56) అన్నీ తప్పులేరాస్తే మేష్టారు పెట్టేది, అట్నుంచి
59) కుంకుమ తో కాళ్ళకు చేసే అలంకారం
60) స్వప్నం, అట్నుంచి
62) సగోత్రులు
64) నగరాల్లోని ఒక ప్రాంతం, అట్నుంచి
67) తండ్రి, అట్నుంచి
69) పోలీసులు వాడే వాహనం, అట్నుంచి
72) అపరిచితుడు కాదు
74) .. … .. , గుళ్ళో రాగం
75) ఆశ్వీయుజంలో ఆడవారు చేసుకునే… పండుగ
76) పెద్ద తుపాకి
77) దిట్టతనము కలది
78) దేనికైనా …. స్పందించాలట
79) కోరుకోకూడనిది
80) అంతా కాదు, మరి ఎంత ?
81) ముద్దుల
85) తలకు చుట్టుకునేది
86) శివక్షేత్రం, నాసికా ….
87) నమ్మటానికి కష్టంగా వుండే సత్యం
88) మహారాష్ట్రలో ఈ లక్ష్మీ అమ్మవారు ప్రసిద్ధి
89) పోట్లాట
93) పిల్లలని భయపెట్టటానికి పనికొచ్చేవాడు
95) సమానం
97) పిల్లలు ఇష్టపడి తాగేవి

## జూలై నెల గళ్ళనుడికట్టు జవాబులు

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 వి | 2 నా | య | 3 కు | 4 డు | | 5 ఓం | | 6 ని | | 7 వూ | ర్ణ | 8 కుం | భ | 9 ము | | 10 అం | కి | 11 తం |
| 12 చ్చ | ర | | 13 దు | రా | 14 శ | | 15 గ | జ | 16 గ | జ | | కు | | క్కి | | చ | | టా |
| 17 ల | చీ | | 18 రు | మా | లు | | డ | | రి | | 19 సో | మ | 20 వా | ర | 21 ము | నా | 22 డు | |
| 23 వి | ర | 24 క్తి | | | 25 డి | 26 న | వ | 27 త్రి | క | | 28 మ | వు | లు | | డు | | 29 గ | 30 ద |
| ఢి | | 31 ర | జా | 32 యి | | వ | | శూ | | | 33 రి | వ్వ | న | | 34 వు | 35 ట్ట | మ | న్ను |
| | 36 తా | ను | | 37 హే | 38 వ | భా | వ | ము | లు | | | | 39 చి | ట్టె | లు | క | | |
| 40 సు | డు | అ | | | ట్టి | | | ల | | 41 వ | 42 న | 43 జ | | | | | 44 వే | వ |
| కృ | | | 45 వే | న | వే | లు | | | 46 శు | క్ర | వా | ర | 47 ము | | 48 వం | 49 వి | టి | |
| 50 త | 51 ల | 52 పా | గ | | రు | | 53 ము | త్తే | భ | ము | | | 54 క్కు | ము | కి | కా | | 55 సం |
| 56 ము | న | య | వ | | | 57 కా | న | | ము | | 58 శ | 59 డ | వ | | 60 ల | సో | | త |
| | ము | | డ | | 61 బా | ర | సా | 62 ల | | | | 63 శ | చ్చ | 64 వ | ము | | 65 వ | స |
| | 66 అ | 67 లం | క | 68 ర | ణ | | | 69 య | వ్వ | 70 న | ము | | 71 లా | గు | | 72 గా | ల | ము |
| | | క | | 73 స | ము | 74 చి | త | ము | | ను | | 75 మ | ర | లు | 76 కా | ను | | |
| 77 అ | 78 మ్మ | | | ము | | వి | | | 79 నా | జూ | కు | | ని | | 80 ని | గ | ని | 80 గ |
| 81 తి | రి | 82 వ | 83 ము | | | 84 వి | ల్లి | | 85 రు | చి | | | | | 86 స్తో | నూ | | వా |
| వి | | 87 సి | గ | | 88 శ్లో | త | | 89 ఉ | మ | | 90 త | 91 కం | | 92 ర | వు | నె | | క్ష |
| 93 న | న్నో | డి | త | న్నో | డ | నా | త | న్నో | డి | న | న్నో | డ | 94 నా | | | | 95 గో | ము |
| య | | వ | | | 96 దూ | ల | | ళ్ళు | | | దం | | 97 లు | 98 కా | 99 బా | | వు | |
| 100 ము | వ్వ | న్నె | | 101 గో | డ | | | | | | తః | | 102 క | లు | వ | పూ | లు | |




SHINY
STAR
SHAWARMA

RNI No. TELTEL/2011/39497 SEPTEMBER2024 POSTAL NO. HSE/1043/2017-1
Date of Publication:1st September Date of Posting:8th Septembe




Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001